

APTEL/26/A4813

# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త




సంపుటి : 01 సంచిక :70 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజిలు : 08, వెల రూ. 2రూ/ గురువారం - 17 - సెప్టెంబర్ - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## తిరుమల బ్రహ్మోత్సవాలు - వైభవంగా శ్రీవారి చిన్నశేష వాహన సేవ



శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో

రెండో రోజు చిన్నశేష వాహనం వైభవంగా సాగింది.

తిరుపతి : తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు చిన్నశేష వాహనం వైభవంగా సాగింది. మలయప్పస్వామి ఐదు తలల చిన్నశేష వాహనంపై పాండురంగస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోవిందనామ స్మరణ మధ్య తిరువాడ వీధుల్లో విహరించారు. దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో మిగతా..2లో

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఆ ఇద్దరూ మళ్లీ అధికారంలోకి తెస్తారు

రేవంత్ రెడ్డి, మహేశ్ గౌడ్ మధ్య పూర్తి సమన్వయం ఉందన్న శ్రీధర్ బాబు



హైదరాబద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య అత్యుత్తమ పరిపాలనా, రాజకీయ సమన్వయం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విజన్, పార్టీ నిర్మాణం ఒకే దిశలో పయనిస్తున్నాయని, రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో తిరిగి ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో చర్చించాలనే తాము భావించామని... అయితే సభకు ముఖం చాటేసే వ్యూహంతోనే కావాలని గందరగోళం సృష్టించి వారు మిగతా..2లో

## ఏపీ తీరం దిశగా అల్పపీడనం.. ఉత్తరాంధ్రకు వర్ష సూచన



- ★ఉత్తర అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం
- ★శనివారం సాయంత్రానికి అల్పపీడనం ఏర్పాటుకు సూచనలు
- ★ఉత్తరాంధ్ర - దక్షిణ ఒడిశా తీరాల వైపు కదిలే అవకాశం
- ★ప్రభావంతో వచ్చే వారం రాష్ట్రంలో వర్షాలు కురిసే ఛాన్స్
- ★రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారిక వెల్లడి

# మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానం.. వారణాసి వెళుతున్న సీఎం చంద్రబాబు

- ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానంపై వారణాసిలో ప్రత్యేక కార్యక్రమం
- 'సేవా సంకల్ప్ అభియాన్'కు హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- వారణాసి-వాద్‌నగర్ సేవా యాత్రలో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- రేపు ఉదయం వారణాసికి బయలుదేరనున్న చంద్రబాబు
- పర్యటనలో భాగంగా కాశీ విశ్వనాథుని దర్శించుకోనున్న సీఎం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం (సెప్టెంబరు 17) వారణాసిలో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని కాశీలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా మోదీ అందించిన సేవలకు గుర్తుగా దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రధాని రాజకీయ జీవితంతో ముడిపడిన వారణాసి, ఆయన స్వస్థలం వాద్‌నగర్‌ను కలుపుతూ 'వారణాసివాద్‌నగర్ సేవా యాత్ర'ను చేపట్టారు. యువత, ప్రజాప్రతినిధులు, సేవా సంస్థల భాగస్వామ్యంతో జరిగే ఈ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని సేవా యాత్రను ఫ్లాగ్ ఆఫ్ చేస్తారు. దేశాభివృద్ధిలో ప్రజా భాగస్వామ్యం, సేవా భావం, సామాజిక బాధ్యత వంటి అంశాల ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.

### సీఎం పర్యటన వివరాలు

ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఉదయం 7:30 గంటలకు విజయవాడ నుంచి మిగతా..2లో

## ప్రైవేటుకు దీటుగా సర్కారీ బడులు.. నెల్లూరులో ఆధునిక పాఠశాలలను ప్రారంభించిన మంత్రి లోకేశ్



- నెల్లూరులో ఆధునికీకరించిన ఆర్ఎస్ఆర్, డీఎస్ఆర్ ప్రభుత్వ స్కూళ్లను ప్రారంభించిన మంత్రి
- వీపీఆర్ ఫౌండేషన్ రూ.8.3 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆర్ఎస్ఆర్ స్కూల్‌కు కార్పొరేట్ హంగులు
- డిజిటల్ తరగతులు, రోబోటిక్స్ ల్యాబ్, సింథటిక్ క్రీడా ప్రాంగణం వంటి ప్రత్యేకతలు
- పాఠశాల పనితీరుపై సమీక్ష.. ఉత్తీర్ణత శాతం పెంచాలని అధికారులకు లోకేశ్ ఆదేశం మిగతా..2లో

## ఇరాన్‌పై యుద్ధం.. అమెరికా ఖజానాకు భారీ షాక్! నెలకు 3 బిలియన్ల అదనపు భారం

- ★ఇరాన్‌పై అమెరికా కొనసాగిస్తున్న యుద్ధం ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై భారీ భారాన్ని మోపుతోంది.
- ★ఆరు నెలల్లోనే ఈ యుద్ధానికి అమెరికా సుమారు 38 బిలియన్ డాలర్ల ఖర్చు



ఆరు నెలల్లోనే ఈ యుద్ధానికి అమెరికా సుమారు 38 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు కాంగ్రెస్‌కు చెందిన నిష్పక్షపాత సంస్థ కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ (జదీూ) తాజా నివేదికలో వెల్లడించింది. యుద్ధం కొనసాగితే ఖర్చు నెలకు మరో 3 బిలియన్ డాలర్ల చొప్పున పెరిగే అవకాశం ఉందని జదీూ అంచనా వేసింది. ఈ లెక్కలు 2026 ఆగస్టు 1 వరకు జరిగిన వ్యయాలను ఆధారంగా చేసుకున్నట్లు పేర్కొన్నారు.

### ద్రవ్యోల్బణంపైనా ప్రభావం

యుద్ధం కారణంగా అమెరికాలో ధరలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని జదీూ తెలిపింది. 2027 తొలి మూడు నెలల్లో ద్రవ్యోల్బణం సుమారు 0.5 శాతం మేర పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి చుట్టూ ఏర్పడిన ఉద్రిక్తతలతో ఇంధన సరఫరాలకు అంతరాయం ఏర్పడటం ధరలపై ఒత్తిడిని పెంచుతోంది. మిగతా..2లో

## పపువా న్యూగినియాలో అద్భుతం... 40 ఏళ్ల తర్వాత మళ్లీ కనిపించిన అరుదైన చేప



- పపువా న్యూగినియాలో వెలుగులోకి వచ్చిన స్పినాక్ పైప్‌ఫిష్
- స్థానిక మహిళ వలకు చిక్కడంతో వెలుగు చూసిన అరుదైన చేప ఉనికి
- ఈ జాతిని 'అంతరించిపోయే చేపల' జాబితాలో చేర్చిన శాస్త్రవేత్తలు
- స్థానికులకు ఎప్పటినుంచో తెలిసినా శాస్త్రీయంగా నిర్ధారణ కాని వైనం

## UPI ఛార్జీలపై కాంగ్రెస్ విమర్శలు NOTAకు మోదీ కొత్త నిర్వచనం ఇచ్చారంటూ ఎద్దేవా!

- యూపీఐపై ఎండీఆర్ నిర్ణయాన్ని తప్పుబట్టిన కాంగ్రెస్
- అమెరికా ఒత్తిడికి కేంద్రం తలొగ్గిందని జైరాం రమేశ్ ఆరోపణ
- నోటాకు కొత్త అర్థం చెప్పారంటూ ప్రధాని మోదీపై విమర్శ



ఢిల్లి : యూపీఐ లావాదేవీలపై కొత్తగా తీసుకొచ్చిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్ ) రాజకీయ దుమారం రేపుతోంది. రూ.2 వేలకుపైగా జరిగే కొన్ని వ్యక్తి నుంచి వ్యాపారికి (ౡ2వీ) చేసే యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం ఎండీఆర్ విధించడంపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. మోదీ సర్కార్ అమెరికా ఒత్తిడికి కేంద్రం తలొగ్గిందంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జి జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా ప్రధాని నోటాకు కొత్త నిర్వచనం ఇచ్చారని అదే 'నరేంద్ర ఆన్‌గోయింగ్ ట్రంప్ అప్పీజ్మెంట్' అర్థం చెబుతున్నారని వ్యాఖ్యానించారు. యూపీఐపై ఇప్పటివరకు కొనసాగిన జీరో ఎండీఆర్ విధానాన్ని తొలగించి ఛార్జీలు విధించడం ద్వారా అమెరికా డిజిటల్ చెల్లింపుల సంస్థలకు ప్రయోజనం కల్పిస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేశారు. అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం గతంలో యూపీఐ ఉచితంగా ఉండటం వల్ల వీసా, మాస్టర్ కార్డ్ వంటి కార్డు నెట్‌వర్క్‌లకు మిగతా..2లో

## మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'.. పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు



- ★అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై ప్రశ్నలు
- ★పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై నకిలీ ఎన్‌ఓసీ ఆరోపణ
- ★గంగుల కమలాకర్ భూములపైనా మంత్రి వ్యాఖ్యలు
- ★22ఏలో నాలుగు లక్షల ఎకరాలే పట్టా భూములని వెల్లడి
- ★47,440 ఎకరాలు తగ్గించినట్లు ప్రభుత్వం వెల్లడి

# కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

- కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.
- అసెంబ్లీలో 22ఏ అంశంపై చర్చ సందర్భంగా కేసీఆర్ కుటుంబ భూముల వివరాలు వెల్లడించారు.
- గత ప్రభుత్వంలో అక్రమంగా ఆస్తులు సంపాదించారని ఆరోపించారు.
- అసెంబ్లీలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి 30 రోజుల్లో విచారణ జరపాలని స్పష్టం చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో 295 ఎకరాల భూమి ఉందని తెలిపారు. అసెంబ్లీలో 22ఏ అంశంపై చర్చ సందర్భంగా కేసీఆర్ కుటుంబ భూములు వివరాలు వెల్లడించారు. గత ప్రభుత్వంలో అక్రమంగా ఆస్తులు సంపాదించారని ఆరోపించారు. 700 ఎకరాల ఫామ్‌హౌస్ కేసీఆర్‌కు ఉందా లేదా తేల్చాలని స్పష్టం చేశారు. 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని కేసీఆర్ ఎందుకు చెప్పలేదని నిలదీశారు. ఫామ్‌హౌస్‌లోని ప్రభుత్వ భూమిని పేదలకు పంచిపెడతానని, శుద్ధి చేసిన చోటే దళితులకు భూములిచ్చి యజమానులను చేస్తానని ఘంటాపథంగా చెప్పారు. ' మిగతా..2లో

## తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధం

సీఎం రేవంత్ రెడ్డితో తెలిపిన సింగపూర్ బృందం



- సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు సింగపూర్ ప్రతినిధులు అంగీకారం తెలిపారు.
- మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ ప్రణాళికలను అసెంబ్లీ ఛాంబర్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వారికి వివరించారు.
- గ్లోబల్ సమ్మిట్‌కు రావాలంటూ సింగపూర్ బృందాన్ని ఆహ్వానించారు.

హైదరాబాద్ : తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ బృందం తెలిపింది. ఈ మేరకు అసెంబ్లీ ఛాంబర్లో సింగపూర్ ఇంధన వాణిజ్య విభాగం శాశ్వత కార్యదర్శి అగస్టిన్ లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానం.. వారణాసి వెళుతున్న సీఎం చంద్రబాబు

ప్రత్యేక విమానంలో బయలుదేరి 9:35 గంటలకు వారణాసి చేరుకుంటారు. ఉదయం 11:15 గంటలకు శ్రీ కాశీ విశ్వనాథుని దర్శించుకుంటారు. అనంతరం రుద్రాక్ష్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే సేవా యాత్ర ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం ముగిసిన తర్వాత మధ్యాహ్నం 3:10 గంటలకు వారణాసి నుంచి తిరుగుపయనమై సాయంత్రం 5:15 గంటలకు అమరావతికి చేరుకుంటారు.

## ఏపీ తీరం దిశగా అల్పపీడనం.. ఉత్తరాంధ్రకు వర్ష సూచన

అమరావతి: బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడేందుకు అనువైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో శనివారం (సెప్టెంబర్ 19) సాయంత్రం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ అల్పపీడనం రాబోయే 3-4 రోజుల్లో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ క్రమంగా బలపడనుందని అధికారులు తెలిపారు. అనంతరం ఇది దక్షిణ ఒడిశా - ఉత్తరాంధ్ర తీరాల వైపు పయనించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీని కదలికలను నిరంతరం గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అల్పపీడనం ప్రభావంతో వచ్చే వారంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. వాతావరణ మార్పులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లే ముందు వాతావరణ హెచ్చరికలను తప్పనిసరిగా గమనించాలని అధికారులు కోరారు.

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

'సిద్దిపేటలో కేసీఆర్ కుటుంబానికి 67.5 ఎకరాలు ఉంది. కేటీఆర్ కుటుంబానికి 123 ఎకరాలు ఉంది. హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు ఉంది. కల్వకుంట్ల కవిత కుటుంబానికి 37 ఎకరాలు ఉంది. జోగినపల్లి సంతోష్‌రావు కుటుంబానికి 79 ఎకరాలు ఉంది. నవీన్‌రావుకు 52 ఎకరాలు, కొండల్‌రావుకు 48 ఎకరాలు ఉంది. కల్వకుంట్ల కుటుంబానికి 9 జిల్లాలోని 24 మండలాల్లో 31 గ్రామాల్లో 439 ఎకరాలున్నాయి" - రేవంత్ రెడ్డి, సీఎం

### త్వరలోనే ధరణి పార్ట్-2 అక్రమాలు బయటపెడతాం

మొత్తం రూ.లక్ష కోట్ల భూకుంభకోణం జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. భూకుంభకోణంపై స్పెషల్ ఎంక్వైరీ టీమ్ (ఎస్ఈటీ), మొత్తం భూకుంభకోణంపై నెలరోజుల్లో నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు చెప్పింది ధరణి పార్ట్- 1 మాత్రమేనని, త్వరలోనే ధరణి పార్ట్-2 అక్రమాలు బయటపెడతామని వెల్లడిచారు. బీఆర్ఎస్ సభ్యులు సభలో ఉన్నప్పుడే అన్నీ బయటపెడతామని తెలిపారు. ఈసారి సమావేశాలకు బీఆర్ఎస్ సభ్యులు వచ్చేలా స్పీకర్ చూడాలని కోరారు. తన కళ్లల్లోకి చూసి మాట్లాడే ధైర్యం వాళ్లకు ఉండదని, టీజీఐఐసీ భూముల్లో జరిగిన అక్రమాలను బడ్జెట్ సెషన్‌లో బయటపెడతామని స్పష్టం చేశారు.

## మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'..

హైదరాబాద్: మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు హరీశ్‌రావు మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. "అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది?" అని హరీశ్‌రావును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి.. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్ఓసీ ఇచ్చిందన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు. అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనని అన్నారు. ఆ విషయం హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్ఓసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనని అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు. 22ఏ నిషేధిత జాబితాపైనా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలు బయటపెడతామని పొంగులేటి తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనుందని చెప్పారు.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఆ ఇద్దరూ మళ్లీ అధికారంలోకి తెస్తారు

సభ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు శాసనసభ ప్రజాస్వామ్య నియమావళి, సభ నిర్వహణ అస్సలు నచ్చవని విమర్శించారు. తమ పదేళ్ల పాలనలో అసెంబ్లీని అతి తక్కువ రోజులు నడిపిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా సుదీర్ఘంగా సభను నిర్వహిస్తుంటే తట్టుకోలేక పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. సభాపతి స్థానాన్ని అవమానిస్తూ, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచేందుకు బీఆర్ఎస్ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలిచేస్తోందని శ్రీధర్ బాబు దుయ్యబట్టారు.

## పపువా న్యూగినియాలో అద్భుతం... 40 ఏళ్ల తర్వాత మళ్లీ కనిపించిన అరుదైన చేప

ఢిల్లీ : దాదాపు 40 ఏళ్లుగా కనుమరుగైపోయిందని భావించిన ఒక అరుదైన మంచినీటి చేప తిరిగి ప్రత్యక్షమైంది. శాస్త్రవేత్తలు 1985లో చివరిసారిగా గుర్తించిన ఈ 'స్పినాక్ పైప్‌ఫిష్'ను పపువా న్యూగినియాలోని సెపిక్ నదిలో తాజాగా కనుగొన్నారు. స్థానిక ప్రజల సహకారం, వారి పరిజ్ఞానం వల్లే ఈ అరుదైన చేప ఉనికి బయటపడటం విశేషం. ఈ ఏడాది జూన్ నెలలో ఈ చేప కోసం గాలిస్తున్న పరిశోధకుల బృందం, ఫలితం లేక నిరాశతో వెనుదిరగడానికి సిద్ధమైన చివరి రోజున ఈ అద్భుతం చోటుచేసుకుంది. ఇంబండో గ్రామానికి చెందిన హెలెన్ అసు అనే స్థానిక మహిళ, రొయ్యల కోసం తన సంప్రదాయ చేతి వల 'ఉంబెన్'తో వేటాడుతుండగా రెండు పైప్‌ఫిష్ లు చిక్కాయి. పరిశోధకురాలు జెర్రికా ఏజ్‌బిగో వాటిని ఫోటోలు తీసి నిపుణులకు పంపగా, వారు అది స్పినాక్ పైప్‌ఫిష్ అని ధ్రువీకరించారు. సముద్ర గుర్రాల జాతికి చెందిన ఈ చేప సన్నని శరీరం, పొడవాటి ముట్టెతో విభిన్నంగా ఉంటుంది. ఆకుపచ్చ-గోధుమ రంగులో ఉండటం వల్ల నది ఒడ్డున ఉండే జలచర మొక్కలలో ఇది సులభంగా కలిసిపోతుంది. సముద్ర గుర్రాల మాదిరిగానే, మగ చేపలు తమ కడుపులోని సంచిలో పిల్లలను మోయడం వీటి ప్రత్యేక లక్షణం. శాస్త్రవేత్తలు దీనిని 'అంతరించిపోయిన చేపల' జాబితాలో చేర్చినప్పటికీ, స్థానిక ప్రజలకు దీని ఉనికి గురించి ఎప్పటి నుంచో తెలుసు. వారు దీనిని 'కరువెంగ్', 'ఇనాప్' వంటి స్థానిక పేర్లతో పిలుచుకుంటారు. దీన్ని బట్టి, శాస్త్రీయ రికార్డులలో లేనప్పటికీ ఈ జాతి ఆ ప్రాంతంలో మనుగడ సాగిస్తోందని అర్థమవుతోంది. ప్రస్తుతం పరిశోధకులు ఈ చేపల జీవనశైలి, ఇతర అంశాలపై మరింత లోతైన అధ్యయనం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

## షహజాద్ భట్టి నెట్‌వర్క్'ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన కేంద్రం

**కేంద్రం హిట్ లిస్ట్ లో 'షహజాద్ భట్టి నెట్‌వర్క్'- ఉపా చట్టం పరిధిలోకి నెట్‌వర్క్- ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానంలో భాగంగానే నిర్ణయం తీసుకున్నట్లు అమిత్ షా ప్రకటన**

ఢిల్లీ : పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న 'షహజాద్ భట్టి నెట్‌వర్క్' (ఎస్ బీఎన్)పై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఈ సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటిస్తూ కేంద్ర హోం శాఖ ప్రకటించింది. ఈ మేరకు బుధవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఉగ్రవాదంపై ప్రధాని మోదీ అనుసరిస్తున్న 'జీరో టాలరెన్స్' విధానంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ మేరకు అమిత్ షా 'ఎక్స్' వేదికగా ఒక పోస్టు పెట్టారు. "ఈ నెట్ వర్క్ , అంతర్జాతీయ సరిహద్దుల గుండా ఆయుధాలు, పేలుడు పదార్థాలు, డ్రగ్స్ స్మగ్లింగ్‌కు పాల్పడుతోంది. అంతేకాదు, అమాయక యువతను, చిన్నపాటి నేరస్థులను తీవ్రవాదం వైపు ప్రేరేపిస్తుంది. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను, మత సామరస్యాన్ని లక్ష్యంగా చేసుకుని విద్వేషపూరిత డిజిటల్ మాధ్యమాల్లో విద్వేషపూరిత కంటెంట్‌ను ప్రచారం చేస్తోంది. ఈ నెట్ వర్క్ అక్రమ కార్యకలాపాలపై ఉపాతో పాటు భారతీయ న్యాయ సంహిత, ఆయుధాల చట్టం, ఆస్తుల ధ్వంసం నిరోధక చట్టం వంటి పలు చట్టాల కింద కేసులు నమోదయ్యాయి."

- అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

దోపిడీలతో మొదలు పెట్టి నేర ప్రపంచంలోకి

పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన షహజాద్ భట్టీ దోపిడీలతో మొదలు పెట్టి నేర ప్రపంచంలోకి అడుగుపెట్టాడు. లాహోర్ అండర్‌వరల్డ్ నెట్‌వర్క్‌లోనూ అతడి పేరు వినిపించింది. అయితే, వర్గాల సమాచారం ప్రకారం, భట్టి పాకిస్థాన్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ)తో సంబంధం కలిగి ఉన్నాడు. అలాగే, సరిహద్దు గుండా ఆయుధాలు, మాదకద్రవ్యాలు,

## తిరుమల బ్రహ్మోత్సవాలు - వైభవంగా శ్రీవారి చిన్నశేష వాహన సేవ

మొదటి పేజి తరువాయి

పాల్గొని స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు: చిన్నశేష వాహనసేవ సందర్భంగా తిరుమలలో వివిధ రాష్ట్రాల కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీ మలయప్పస్వామివారు దేవేరులతో కలిసి చిన్నశేష వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. స్వామివారి వాహనసేవకు ముందు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు తమతమ సంప్రదాయ కళారూపాలను భక్తి, సంగీతం, నృత్య సమ్మేళనంతో ప్రదర్శించి భక్తులను పరవశింపజేశారు. ఈ సందర్భంగా 9 రాష్ట్రాలకు చెందిన 20 కళాబృందాల నుంచి 539 మంది కళాకారులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, తమిళనాడు, పశ్చిమబెంగాల్, అస్సాం, మహారాష్ట్ర, పుదుచ్చేరి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమ ప్రాంతాల కళా



సంప్రదాయాలను తిరుమలలో ఆవిష్కరించారు. రాత్రి 7 గంటలకు హంస వాహనసేవ జరగనుంది. బ్రహ్మోత్సవాల్లో భాగమైన సీఎం: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం సాయంత్రం కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు స్వామివారికి సీఎం హోదాలో 15వ సారి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో సీఎంకు పండితులు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో రవిచంద్ర స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. మరోవైపు తిరుమలలో మలయప్పస్వామి బ్రహ్మోత్సవాలు వైభంగా జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, కుటుంబ సభ్యులు పెద్దశేష వాహన సేవలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ: తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు జరుగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సోమవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఇందులో భాగంగా శ్రీవారి తరఫున సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహించారు.

## తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధం సీఎం రేవంత్ రెడ్డితో తెలిపిన సింగపూర్ బృందం

మొదటి పేజి తరువాయి

రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా భేటీ నిర్వహించింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టడమే కాకుండా రాష్ట్రాభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని కోరారు. దీంతో పాటు రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలించే అంశాలు, ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల గురించి కూడా సీఎం వారికి సమగ్రంగా వివరించారు.

మూసీ పునరుజ్జీవంతో నైట్ ఎకానమీకి ప్రోత్సాహం

సమావేశంలో సింగపూర్ ప్రతినిధి బృందానికి సీఎం రేవంత్ రెడ్డి మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు మొదటి దశలో భాగంగా మూసీ, ఈసీ నదుల సంగమ స్థలమైన గాంధీ సరోవరం వరకు పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నదీతీర అభివృద్ధితో పాటు నైట్ ఎకానమీ వ్యవస్థను ప్రోత్సహించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీని పూర్తిస్థాయి నెట్ జీరో నగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కూడా వారితో సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

### గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం

హైదరాబాద్ నగరాన్ని కేవలం పర్యాటక కేంద్రంగానే కాకుండా గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి సింగపూర్ ప్రతినిధులతో వివరించారు. హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, ఎంఐటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వంటి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ విద్యాసంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి అంగీకరించాయని వారికి తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక సేవలు అందించడం, పెట్టుబడుల గురించి ముఖ్యమంత్రి కోరగా సింగపూర్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో రాబోయే డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీలో ప్రభుత్వం నిర్వహించనున్న ప్రతిష్టాత్మక తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కు



సింగపూర్ ప్రతినిధి బృందాన్ని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని సీఎం భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు దీటుగా సర్కారీ బడులు.. నెల్లూరులో ఆధునిక పాఠశాలలను ప్రారంభించిన మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి

అమరావతి : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా నెల్లూరు నగరంలో మరో ముందడుగు పడింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో అత్యంత ఆధునికంగా అభివృద్ధి చేసిన రెండు ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన నెల్లూరు చేరుకోగా, మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహా పలువురు జిల్లా టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ముందుగా నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి చెందిన వీపీఆర్ ఫౌండేషన్ అందించిన రూ.8.3 కోట్ల ఆర్థిక సహకారంతో సమూలంగా ఆధునికీకరించిన ఆర్.ఎస్.ఆర్. మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నూతన భవనాలను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగి విద్యార్థులతో ముచ్చటించారు. తరగతి గదులు, ప్రయోగశాలలు, డైనింగ్ హాల్‌ను పరిశీలించి, మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు.



### కార్పొరేట్ హంగులతో ఆర్ఎస్ఆర్ స్కూల్

వీపీఆర్ ఫౌండేషన్ నిధులతో రెండు అంతస్తుల్లో నిర్మించిన ఈ పాఠశాలలో మొత్తం 43 తరగతి గదులను అందుబాటులోకి తెచ్చారు. డిజిటల్ బోధన కోసం ప్రతి గదిలో ఎల్ఈడీ స్క్రీన్లు, ఆధునిక బెంచీలు ఏర్పాటు చేశారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థులకు ప్రయోగాత్మక, సాంకేతిక విద్య అందించేందుకు ప్రత్యేకంగా కంప్యూటర్, రోబోటిక్స్, ఆస్ట్రో, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లను సిద్ధం చేశారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆర్ట్, మ్యూజిక్, డ్యాన్స్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేయడం విశేషం. చదువుతో పాటు క్రీడలకు కూడా పెద్దపీట వేస్తూ పాఠశాలలో ఎకరం విస్తీర్ణంలో విశాలమైన క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేశారు. ఇందులో ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు సుమారు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సింథటిక్ కోర్టును, అవుట్‌డోర్ జిమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. అనంతరం మూలపేట 39వ డివిజన్‌లో రూ.13.4 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆధునీకరించిన దేవిరెడ్డి శారద (డీఎస్ఆర్) ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలను కూడా లోకేశ్ ప్రారంభించారు.

### ఫలితాలపై దృష్టి పెట్టండి: మంత్రి లోకేశ్

పాఠశాలల ప్రారంభోత్సవం అనంతరం, ఆర్.ఎస్.ఆర్. పాఠశాల పనితీరుపై ప్రధానోపాధ్యాయుడు, ఇతర అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష నిర్వహించారు. కేవలం భవనాలు నిర్మిస్తే సరిపోదని, విద్యా ప్రమాణాలు, ఫలితాలు కూడా మెరుగుపడాలని స్పష్టం చేశారు. గతేడాది పదో తరగతిలో కేవలం 60.19 శాతం ఉత్తీర్ణత మాత్రమే నమోదవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు, ఎన్‌రోల్‌మెంట్ ఎందుకు తగ్గుతున్నాయని ఆరా తీశారు. ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.శరణి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## UPI ఛార్జీలపై కాంగ్రెస్ విమర్శలు- NOTAకు మోదీ కొత్త నిర్వచనం ఇచ్చారంటూ ఎద్దేవా!

మొదటి పేజి తరువాయి

పోటీ పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించిందని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా 0.4 శాతం ఎండీఆర్ ఎందుకు నిర్ణయించారో కేంద్రం వివరించాలని కోరారు. యూపీఐ ఛార్జీలపై 0.4 శాతం ఎండీఆర్ విధించడం వెనక కారణమేంటని జైరాం రమేశ్ ప్రశ్నించారు. డెబిట్ కార్డుల ఎండీఆర్ కూడా ఇదే స్థాయిలో ఉండటంతో అమెరికా కార్డు కంపెనీలు యూపీఐతో పోటీ పడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారా? అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. యూపీఐని ఆర్థికంగా 'సస్టెయినబుల్'గా మార్చడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో ఆ వాదనకు ఈ నిర్ణయం ఎలా దోహదపడుతుందో చెప్పాలని ఆయన కోరారు.

### అమెరికా వాణిజ్య విధానాలపైనా విమర్శలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై అనుసరిస్తున్న విధానాలను కూడా జైరాం రమేశ్ తన విమర్శల్లో ప్రస్తావించారు. భారత్‌పై 100 శాతం సుంకాలకు సంబంధించిన బిల్లును అమెరికా ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టనున్నారని, సెనేట్ ఇప్పటికే దానికి ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. అదేవిధంగా భారతీయ వలసదారులపై అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోందని ఆయన ఆరోపించారు. హెచ్ -1బీ వీసా వ్యయాలు పెరిగాయని, ఉద్యోగం కోల్పోయినవారిపై భవిష్యత్తులో తక్షణ బహిష్కరణకు సంబంధించిన నిబంధనలు రావచ్చని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత అమెరికా-భారత్ సంబంధాలపై తన రాజకీయ విమర్శల్లో భాగంగా చేశారు.

### 2017 జీఎస్ టీ రిడక్స్ అంటూ మరో విమర్శ

మరో పోస్ట్ లో ఎండీఆర్ నిర్ణయాన్ని 2017 జీఎస్‌టీ రిడక్స్ గా అభివర్ణించారు. యూపీఐ వ్యవస్థను ఆర్థికంగా నిలకడగా ఉంచేందుకు ఛార్జీలు అవసరమని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఈ నిర్ణయం వెనక కారణాలను మరింత స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఆరోపణలకు బీజేపీ స్పందిస్తూ, యూపీఐ వినియోగదారులపై ఎలాంటి ఛార్జీ విధించడం లేదని కేంద్రం స్పష్టంగా చెప్పినప్పటికీ ప్రతిపక్షం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తోందని విమర్శించింది. దీంతో యూపీఐ ఎండీఆర్ అంశం ప్రస్తుతం ఆర్థిక నిర్ణయాన్ని దాటి రాజకీయ చర్చగానూ మారింది. ఎన్ పీసీఐ కొత్త ఫ్రేమ్‌వర్క్ ప్రకారం 2026 అక్టోబర్ 15 నుంచి రూ.2,000కు మించిన కొన్ని పర్సన్ టు



మర్చంట్ (పీ2వీ) యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ వర్తించనుంది. అధిక విలువైన లావాదేవీలకు గరిష్ఠ ఎండీఆర్ రూ.300గా ఉంటుంది. అయితే వినియోగదారులు యూపీఐ ద్వారా చెల్లింపులు చేయడానికి ఎలాంటి ఛార్జీ చెల్లించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. వ్యక్తి నుంచి వ్యక్తికి జరిగే యూపీఐ లావాదేవీలు కూడా ఉచితంగానే కొనసాగుతాయి. రూ.2,000 వరకు ఉండే వ్యాపార లావాదేవీలకు కూడా కొత్త ఎండీఆర్ వర్తించదు.

## ఇరాన్‌పై యుద్ధం.. అమెరికా ఖజానాకు భారీ షాక్! నెలకు $3 బిలియన్ల అదనపు భారం

మొదటి పేజి తరువాయి

ఆయుధ నిల్వలపై తీవ్ర ఒత్తిడి

యుద్ధంలో భారీగా ఆయుధాలను వినియోగించడం వల్ల అమెరికా సైనిక నిల్వలు కూడా తగ్గుతున్నాయి. ముఖ్యంగా దీర్ఘశ్రేణి ఖచ్చితత్వ క్షిపణులు సహా కీలక ఆయుధాల వినియోగం వేగంగా పెరిగినట్లు నివేదిక పేర్కొంది. ఈ నిల్వలను తిరిగి భర్తీ చేయడానికి ఐదేళ్ల వరకు సమయం పట్టే అవకాశం ఉందని జదీూ అంచనా వేసింది. దీంతో చైనా-తైవాన్ వంటి మరో పెద్ద సైనిక సంక్షోభం తలెత్తితే అమెరికా సైన్యం తక్షణమే స్పందించే సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### 90 బిలియన్ డాలర్ల అత్యవసర నిధులు?

జూలైలో సెనేట్ విచారణ సందర్భంగా అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఆయుధ నిల్వలను తిరిగి నింపేందుకు దాదాపు 90 బిలియన్ డాలర్ల అత్యవసర నిధులు అవసరమని కోరారు. ఆయుధాల కొరత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఇదిలా ఉండగా, జదీూ ఆడిటర్లకు రక్షణ శాఖ పూర్తిస్థాయిలో సహకరించలేదని నివేదిక పేర్కొంది.

### హోర్ముజ్‌పై దాడులతో ఇంధన సంక్షోభం

ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన మార్గమైన హోర్ముజ్ జలసంధి చుట్టూ దాడులు, ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయి. యుద్ధానికి ముందు ప్రపంచ చమురు సరఫరాలో సుమారు ఐదో వంతు ఈ మార్గం గుండా రవాణా



అయ్యేది. సరఫరాలు తగ్గడంతో చమురు, డీజిల్ ధరలు గణనీయంగా పెరిగాయి. అయితే జదీూ తాజా లెక్కల్లో ఇటీవల జరిగిన కొన్ని హోర్ముజ్ దాడులు, అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల ఖర్చు పూర్తిగా చేర్చలేదు. అలాగే యుద్ధానికి నిధులు సమకూర్చేందుకు భవిష్యత్తులో తీసుకునే రుణాల వడ్డీ వ్యయాలు కూడా ఇందులో లేవు. దీంతో వాస్తవ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉంది.

### అమెరికా బడ్జెట్‌పైనా భారం

ఇప్పటికే అమెరికా ఆర్థిక లోటు భారీ స్థాయిలో ఉంది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి 11 నెలల్లో ఫెడరల్ బడ్జెట్ లోటు 2 ట్రిలియన్ డాలర్లకు చేరిందని జదీూ సెప్టెంబర్ 9న తెలిపింది. ఈ నేపథ్యంలో ఇరాన్ యుద్ధానికి పెరుగుతున్న వ్యయం ప్రభుత్వ ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచుతోంది. ఇరాన్ యుద్ధంలో ఇప్పటివరకు 18 మంది అమెరికా సైనికులు మరణించినట్లు =వబ్‌వతీం పేర్కొంది. యుద్ధం కొనసాగుతున్న కొద్దీ మానవ నష్టం, ఆయుధాల పునఃభర్తీ, ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం, ప్రభుత్వ వ్యయం వంటి అంశాలు అమెరికాకు కీలక సవాళ్లుగా మారుతున్నాయి. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్ యుద్ధాలతో పోలిస్తే ప్రస్తుత వ్యయం ఇంకా చాలా తక్కువగానే ఉన్నప్పటికీ, ఆరు నెలల్లోనే 38 బిలియన్ డాలర్ల వ్యయం, నెలకు మరో 3 బిలియన్ల పెరుగుదల అంచనా వేయడం అమెరికా ఆర్థిక, రక్షణ వ్యవస్థలపై యుద్ధ ప్రభావం ఎంత వేగంగా పెరుగుతోందో సూచిస్తోంది.

# ఆయిల్‌పామ్ సాగుతో రైతుల ఆదాయం పెంపు.

ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు

కలెక్టర్ డీకే బాలాజి పిలుపు



బాపులపాడు శ్రీవార్త న్యూస్ సంప్రదాయ పంటలతో పోలిస్తే రైతులకు మెరుగైన, నిరంతర ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, కృష్ణా జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపునిచ్చారు.బుధవారం బాపులపాడు మండలం సీతారాంపురం గ్రామంలో రైతు మద్ది శ్రీనివాసరావు సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. గతంలో వరి సాగు చేసిన భూమిలో ఆయిల్‌పామ్ సాగును చేపట్టిన రైతుతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి సాగు విధానం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, అంతర పంటల సాగు, దిగుబడి, మార్కెటింగ్ తదితర అంశాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ఆదాయాన్ని పెంచే ఉద్దేశంతో ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. కృష్ణా జిల్లాలోని వాతావరణం, భూముల పరిస్థితులకు అనుకూలంగా ఉన్న ఆయిల్‌పామ్ సాగును రైతులు ప్రత్యామ్నాయ పంటగా పరిశీలించాలని సూచించారు. సంప్రదాయ పంటలైన వరి, మినుములు తదితర పంటల ద్వారా వచ్చే ఆదాయంతో పోలిస్తే,



ఆయిల్‌పామ్ ద్వారా దీర్ఘకాలికంగా, క్రమం తప్పకుండా ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.ఆయిల్‌పామ్ సాగు చేపట్టే రైతులకు ప్రభుత్వం వివిధ రకాల రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తోందని కలెక్టర్ తెలిపారు. మొక్కల నాటే సామగ్రి కోసం సుమారు రూ.29,500 వరకు, మొదటి నాలుగు సంవత్సరాల్లో ఇతర నిర్వహణ ఖర్చుల కోసం రూ.10,500 వరకు, బోర్‌వెల్ కోసం రూ.50 వేలు పంపుసెట్ కోసం రూ.10 వేలు వరకు ప్రభుత్వ సహాయం అందిస్తున్నట్లు వివరించారు.ఆయిల్‌పామ్ గెలలు దిగుబడికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ విషయంలోనూ రైతులకు ఇబ్బందులు లేకుండా ఆయిల్‌పామ్ కొనుగోలు చేసే సంస్థలు ప్రతి 15 రోజులకు ఒకసారి రైతుల పొలాల వద్దకు వచ్చి ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నాయని తెలిపారు. దీంతో రైతులకు క్రమం తప్పకుండా ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు.రైతు మద్ది శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ తోట ప్రారంభ దశలో అంతర పంటగా మొక్కజొన్న సాగు చేసుకుంటూ ఆదాయాన్ని కొనసాగించామని కలెక్టర్‌కు వివరించారు. భవిష్యత్తులో ప్రతి 15 రోజులకు ఒకసారి ఆయిల్‌పామ్ ద్వారా ఆదాయం వచ్చే అవకాశం ఉండటంతో ఇతర పంటల మాదిరిగా ఏడాదికి ఒకసారి ఆదాయం కోసం ఎదురుచూడాల్సిన అవసరం ఉండదన్నారు.ఈ విధానాన్ని జిల్లాలోని ఇతర రైతులు కూడా ఆదర్శంగా తీసుకుని తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించిన ప్రభుత్వ రాయితీలు, సాంకేతిక సహాయం తదితర అంశాల్లో రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.కలెక్టర్ వెంట జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి జె జ్యోతి తదితరులు ఉన్నారు.

## పామర్రు లో వీఆర్ఏల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆందోళన

... శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాకు వినతిపత్రం




పామర్రు శ్రీ వార్త న్యూస్ గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ పామర్రు మండల వీఆర్ఏలు మంగళవారం నుంచి సామూహిక నిరాకరణ సమ్మెకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (వీఆర్ఏ జేఏసీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ సమ్మె చేపట్టినట్లు తెలిపారు.ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాకు తను కూడా విన్నవించుకుంటూ వినతి పత్రాన్ని అందజేశారు. వీఆర్ఏ సంఘం నాయకులు అర్జీ సమర్పించారు. జిల్లా వీఆర్ఏ సంఘం నేత చాట్ల రమేష్ ఆధ్వర్యంలో వీఆర్ఏలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ విజయవాడ రోడ్డు లో రిలే ఫాస్ట్ చేపట్టారు.వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని, నామినీగా పనిచేస్తున్న వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే జీఓ నంబరు 13 ప్రకారం సీనియారిటీ ఆధారంగా, ఇంటర్ విద్యార్హత కలిగిన అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలని కోరారు.తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని వీఆర్ఏలు విజ్ఞప్తి చేశారు.

## పాపవినాశనములో గణనాధునికి విశేష పూజలు

## -భక్తిశ్రద్ధలతో గణనాధునికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :మండల పరిధిలోని పాపవినాశనం గ్రామంలో గణనాధుని మహోత్సవాలు కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాల సమర్పించారు. కమిటీ వారు మాట్లాడుతూ దేవుళ్ళలో అగ్ర తాంబూలం గణనాధునికేనని, గణనాధుని పూజ చేయడంతో ప్రతి విషయంలో విజయం సాధిస్తామని అదే మా గ్రామస్తుల యొక్క నమ్మకం అని వారు పేర్కొన్నారు. గణనాధునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కమిటీ సభ్యులు ముసునూరు రమేష్, సుంకర ప్రవీణ్, మురాల రామస్వామి, మొవ్వ జయేంద్ర, కలకండ నాగశివాజీ, కలకండ నాగమల్లేశ్వరరావు, తదితర భక్తులు పాల్గొని గణనాధునికి విశేష పూజలు నిర్వహించారు.

## వీఆర్ఎల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి - సీపీఎం నేత వాకా




ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :మా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘాల యాక్షన్ కమిటీ పిలుపు మేరకు మండల వీఆర్ఎలు తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ వీఆర్ ఏలకు పే స్కేలు అమలు చేయాలని, నామినీగా పని చేస్తున్న వీఆర్ఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, వీఆర్ఏ నుంచి వీఆర్వోగా ప్రమోషన్ జీవో 13, సీనియార్టీ ప్రకారం ఇంటర్ క్వాలిఫికేషన్తో ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీఆర్ఎల నిరసనకు ఘంటసాల మండల సీపీఐ పార్టీ తరుపున వాకా రామచంద్రరావు సంఘీభావం తెలియజేశారు. వీఆర్ఎలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో వీఆర్ఎలతో సీపీఐ పార్టీ కలిసి పోరాటం చేస్తుందని రామచంద్రరావు తెలియజేశారు. మండల వీఆర్ఎల సంఘం అధ్యక్షులు వక్కలగడ్డ వేణుగోపాలరావు, కార్యదర్శి నెరుసు వెంకటేశ్వరరావు, కోశాధికారి కొండేటి మౌనికతో పాటు 27 మంది వీఆర్వలు పాల్గొన్నారు.

## ఎయిడెడ్ టీచర్ల సర్దుబాటు కౌన్సెలింగ్ నిలిపివేయాలి.

ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం వినతికి సానుకూలంగా స్పందించిన డీఈవో సుబ్బారావు



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ విద్యా సంవత్సరం మధ్యలో టీచర్ల సర్దుబాటుతో పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులు చదువులకు ఆటంకాలు కలుగుతాయని అందువల్ల టీచర్ల సర్దుబాటు ప్రక్రియ నిలిపి వేయాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు కోరారు.ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారిక యూ వి సుబ్బారావు కు వినతి పత్రం అంద చేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో దాదాపు వివిధ యాజమాన్యాల కింద పనిచేస్తున్న 44 మంది ఉపాధ్యాయ సర్దుబాటు ప్రక్రియ కొరకు జిల్లా విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులతో డీఈఓ కార్యాలయానికి ఉపాధ్యాయులు వచ్చారు.ఉపాధ్యాయులకు మద్దతు గా కార్యాలయానికి వచ్చిన సురేష్ బాబు మాట్లాడుతూ విద్యా సంవత్సరం మధ్యలో కౌన్సిలింగ్ నిర్వహించి టీచర్ల సర్దుబాటు చేయడం వల్ల పదవ తరగతి విద్యార్థుల చదువులకు ఆటంకాలు కలుగుతాయని,



క్షేత్రస్థాయిలో పాఠశాలలకు లాభం కంటే నష్టమే జరిగే అవకాశం ఉందని సురేష్ బాబు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు దీర్ఘకాలిక సమస్యలు తోపాటు ఇతర అనారోగ్య పరిస్థితుల్లో ఆకస్మాత్తుగా దూరాలకు బదిలీ చేయడంతో ఆ ప్రభావం విద్యార్థుల చదువులు పై పడతాయన్నారు. పాఠశాలలో వివిధ విద్యా కార్యక్రమాలు,స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ఇతర బోధనేతర కార్యక్రమాలతో టీచర్లు నిమగ్నమైన సమయంలో సర్దుబాటు ప్రక్రియ సరికాద న్నారు.సంఘ నేతల వినతులను పరిగణనలోనికి తీసుకొని సర్దుబాటు ప్రక్రియను తాత్కాలికంగా నిలిపి వేసినట్లు డిఇఓ సుబ్బారావు తెలిపారు.ఈసందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు, ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మొవ్వ నాగేశ్వరరావు సంవత్సరీకంలో విక్కుర్తి



ఘంటసాల, శ్రీ వార్త :మండల పరిధిలోని తాడేపల్లి గ్రామంలో బుధవారం జరిగిన మొవ్వ నాగేశ్వరరావు సంవత్సరీకం కార్యక్రమానికి అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు అండగా నిలిచిన టిడిపి నాయకులు.



ఘంటసాల, శ్రీవార్త :మండల పరిధిలోని లంకపల్లి గ్రామంకు చెందిన షేక్ సలీమ్ ఇంటికి విద్యుదాఘాతంతో అగ్ని ప్రమాదం జరగడంతో పూరిళ్లు దగ్ధమై సర్వం కోల్పోవడం జరిగింది. ఈ అగ్ని బాధితులకు కర్నూలు వాస్తవ్యులు కొమ్మారెడ్డి వెంకటేశ్వర్లు వారి కుమారుడు కొమ్మారెడ్డి రామ్మోహన్రావు రూ 10 వేలు కొమ్మారెడ్డి లీలా కృష్ణయ్య రూ 5 వేలు మొత్తం రూ 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. టిడిపి గ్రామ అధ్యక్షులు కొమ్మరెడ్డి లీలా కృష్ణ, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి కొల్లూరి సాయి రాంబాబు, మాజీ సర్పంచ్ పెనుమాక సుదర్శన్రావు పాల్గొన్నారు

## మేళతాళాలతో గణనాధుని గ్రామోత్సవం



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో వేంచేసి ఉన్న ముదిరాజ్ రామాలయం నందు ప్రతిష్టించిన గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అంగరంగ వైభవంగా ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామోత్సవం బుధవారం నిర్వహించారు. గణనాధునిని శ్రీకాకుళం పురవీధుల్లో మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా గణనాధుని ఊరేగిస్తూ కృష్ణమ్మ ఒడిలోకి చేర్చారు. ముదిరాజ్ కమిటీ సభ్యులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యం సిద్ధిస్తుంది: ..సిడిపిఓ భార్గవి సత్యశ్రీ



పామర్రు,శ్రీ వార్త న్యూస్ తక్కువ ఖర్చుతో కూడిన పోషక విలువల ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనత వంటి సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చని పామర్రు ఐసీడీఎస్ అధికారిని భార్గవి పేర్కొన్నారు. బుధవారం పామర్రు మండలం సెక్టార్ పరిధిలో సూపర్వైజర్ నూతక్కి సత్యశ్రీ ఆధ్వర్యంలో 'పోషణ్ మాస్' (పోషణ మాసోత్సవాలు) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భవతులు, బాలింతలు తమ దైనందిన ఆహార అలవాట్లలో ఆకుకూరలు, తాజా కూరగాయలు, తృణధాన్యాలు (చిరుధాన్యాలు) మరియు సీజనల్ పండ్లను తప్పనిసరిగా చేర్చుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా తల్లీ, పిల్లలిద్దరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని వివరించారు. ఈ అవగాహన సదస్సులో సిహెచ్ఓ డాక్టర్ దీప్తి, మహిళా సంరక్షణ కార్యదర్శి ఝాన్సీ, గర్భిణులు, బాలింతలతో పాటు స్థానిక ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, పాల్గొన్నారు.

## పూజలు నిర్వహిస్తున్న విక్కుర్తి దంపతులు

## మూడవ రోజు టీడీపీ కార్యాలయంలో వైభవంగా వినాయక పూజలు



అవనిగడ్డ సెప్టెంబర్ 16 శ్రీ వార్త గణేష్ నవరాత్రులు పురస్కరించుకుని అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మూడవ రోజు బుధవారం వినాయకునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరునికి పుష్పార్చనలు చేసి, వివిధ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## కేక్ కట్ చేస్తున్న కూటమినేతలు

## మంత్రి వై సత్య కుమార్ పుట్టినరోజులు వేడుకలు ఘనంగా జరిగాయి



అవనిగడ్డ సెప్టెంబర్ 16 శ్రీ వార్త రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు వై సత్య కుమార్ పుట్టినరోజు వేడుకలు బిజెపి రాష్ట్ర కౌలు రైతుకన్వీనర్ జీవీనగరాయులు ఆధ్వర్యంలో బుధవారం అవనిగడ్డ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కేకు కట్ చేసి అనంతరం ఆసుపత్రి లో రొట్టె లు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అవనిగడ్డ మార్కెట్ కమిటీ చైర్మన్, కొల్లూరి వెంకటేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది అందే శ్రీరామ కృష్ణ మూర్తి, హాస్పటల్ సూపర్ డెంట్ మేడబలిమి జయకుమార్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భోగాది చంద్ర శేఖర్, సర్ జిల్లా కన్వీనర్ తుంగల వెంకట గిరి, గుండాబత్తిన గీతకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కోట సత్యన్నారాయణ, మండల బిజెపి అధ్యక్షులు, జనసేన నాయకురాలు బచ్చు కృష్ణ కుమారి, సోబిల ఏడుకొండలు, బిజెపి నాయకులు అల్లూరి శివశ్రీనివాసరావు,పాల్గొన్నారుల

## వినాయక పోస్టల్ ఆవిష్కరిస్తున్న తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు

విహెచ్పి నేతలు వినాయక నిమజ్జనంలో పర్యావరణాన్ని కాపాడుదాం



అవనిగడ్డ సెప్టెంబర్ 11 శ్రీ వార్త వినాయక నవరాత్రుల సందర్భంగావిశ్వహిందూ పరిషత్ జిల్లాఅధ్యక్షులు బూరగడ్డ శ్రీనాథ్ సూచనల మేరకు అవనిగడ్డ ప్రఖండ సభ్యుల ఆధ్వర్యంలో అవనిగడ్డ తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి విక్కుర్తి శ్రీనివాసరావు చేతుల మీదుగా పర్యావరణ పరిరక్షణ పోస్టర్ ఆవిష్కరణ చేశారు పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడు బాధ్యతని గుర్తు చేశారు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధిద్దాం పర్యావరణాన్ని ప్రజల ప్రాణాలనికాపాడుకుందాం హిందువులుగా విశ్వశాంతిని కోరుకుందాం భక్తితో పాటు క్రమశిక్షణ పాటిస్తూ గణేష్ మండపాలలో భక్తి గీతాలుకే ప్రాధాన్యత ఇస్తూ నిమజ్జనం కార్యక్రమాలలో సంపూర్ణ క్రమశిక్షణతో పాటు భక్తిశ్రద్ధలతో ప్రశాంతత కలిగించే గణేష్ నామస్మరన చేసుకుంటూ పోలీసుల సూచనలు పాటిస్తూ ఎటువంటిఅవాంఛనీయ సంఘటనలుజరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అవనిగడ్డ ప్రఖండ అధ్యక్షుడు కమ్మిలి సుబ్రహ్మణ్యేశ్వర రావు ప్రాంత ప్రముఖ్ లింగం బసన శంకర్రావు విశ్వహిందూ పరిషత్ కృష్ణాజిల్లా మట మందిర్ సహప్రముఖ్ అన్నపరెడ్డి కృష్ణ ప్రఖండ కార్యదర్శి పూతబోయిన వెంకట సుబ్రహ్మణ్యం అవనిగడ్డ ఖండ అధ్యక్షులు గరికిపాటి హరిబాబు కోడూరు ఖండ అధ్యక్షులు కోట సత్యనారాయణ నాగాయలంక ఖండ అధ్యక్షులు లంకె వర్మ మోపిదేవి ఖండ అధ్యక్షులు అర్జ ఏడుకొండలు మానేపల్లి సునీల్ కుమార్ అద్దేపల్లి ప్రసాద్ గంగు దేవరాజ వరప్రసాద్ పులిగడ్డ వెంకటేశ్వరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక
కొత్త ఆలోచన.. కొత్త వార్త



## కొత్తకోట మున్సిపల్ కాంప్లెక్స్‌లో పోలీసు షాప్ నెం.6కు ఓపెన్ టెండర్ ఈ నెల 28న బహిరంగ టెండర్ నిర్వహణ జిల్లా ఎస్పీ సునితొరెడ్డి

### షాప్‌ను అద్దెకు తీసుకునేందుకు ఆసక్తిగల వ్యాపారులకు అవకాశం

వనపర్తి జిల్లా ప్రతినిధి బాలరాజు 16 సెప్టెంబర్ 2026 బుధవారం కొత్తకోట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా ఎక్స్‌రోడ్డులోని మున్సిపల్ కాంప్లెక్స్ భవనంలోని పోలీసుశాఖకు సంబంధించిన షాప్ నంబర్--6ను అద్దెకు కేటాయించేందుకు ఈ నెల 28-09-2026 సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్ లో ఉదయం 11 గంటలకు ఓపెన్ టెండర్ నిర్వహించనున్నట్లు వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి కలిగిన వ్యాపారులు ఓపెన్ టెండర్‌లో పాల్గొని షాప్‌ను అద్దెకు పొందేందుకు అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. టెండర్‌కు సంబంధించిన నిబంధనలు, రిజర్వ్ ధర తదితర పూర్తి వివరాల కోసం రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, (ఆర్ ఐ ఎమ్ టీ ఓ) వనపర్తి శ్రీనివాస్ గారిని సంప్రదించాలని సూచించారు.సంప్రదించవలసిన అధికారి:శ్రీనివాస్,రిజర్వ్ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ-ఎం టీ ఓ), వనపర్తి ఫోన్: 8712670604

## సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు అధికారులతో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చర్చలు



సత్తుపల్లి ఆర్సి / సెప్టెంబర్ 16( సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన పలు అభివృద్ధి పనులకు నిధులు, పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సంబంధిత ఉన్నతాధికారులను కలిశారు.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సీఎండీ శ్రీమతి టి.కె. శ్రీదేవి, ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టియానచౌట్‌ను కలిసి సత్తుపల్లి మున్సిపాలిటీలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే స్వయంగా చర్చించి, చేపట్టాల్సిన పనులు, వాటి అవసరాన్ని వివరించారు.సత్తుపల్లి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, రిహానా బేగం తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు శిబిరం



పెద్దపల్లి,16 సెప్టెంబర్ : ప్రత్యేక అవసరాలు కలిగిన 18 సంవత్సరాల లోపు విద్యార్థుల కోసం ఈ నెల 18న పెద్దపల్లిలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నారు. అమర్‌నగర్‌లోని సిరి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9:30 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. అర్హులైన విద్యార్థులు తల్లిదండ్రులు లేదా సహాయకులతో కలిసి శిబిరానికి హాజరుకావాలని సూచించారు. శిబిరానికి వచ్చే విద్యార్థులు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత శాతం ఉన్న ప్రభుత్వ ధ్రువపత్రం, ఆదాయ ధ్రువపత్రం లేదా రేషన్ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. వికలాంగత ధ్రువపత్రం లేని విద్యార్థులు ప్రభుత్వ వైద్యుడు జారీ చేసిన సర్టిఫికెట్‌ను సంబంధిత ప్రధానోపాధ్యాయుడు లేదా మండల విద్యాధికారి ధ్రువీకరించి తీసుకురావచ్చని పేర్కొన్నారు. రేషన్ కార్డులో ఆదాయ వివరాలు ఉన్నట్లయితే ప్రత్యేకంగా ఆదాయ ధ్రువపత్రం అవసరం లేదని తెలిపారు. శిబిరాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు మండల ఐఈఆర్పీలు శ్రీనివాస్, సౌజన్యలను 9948675249, 9441090692 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## కొత్తకోట మున్సిపల్ కాంప్లెక్స్‌లో పోలీసు షాప్ నెం.6కు ఓపెన్ టెండర్ ఈ నెల 28న బహిరంగ టెండర్ నిర్వహణ జిల్లా ఎస్పీ సునితొరెడ్డి

### షాప్‌ను అద్దెకు తీసుకునేందుకు ఆసక్తిగల వ్యాపారులకు అవకాశం



వనపర్తి జిల్లా ప్రతినిధి బాలరాజు 16 సెప్టెంబర్ 2026 బుధవారంకొత్తకోట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా ఎక్స్‌రోడ్డులోని మున్సిపల్ కాంప్లెక్స్ భవనంలోని పోలీసుశాఖకు సంబంధించిన షాప్ నంబర్--6ను అద్దెకు కేటాయించేందుకు ఈ నెల 28-09-2026 సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్ లో ఉదయం 11 గంటలకు ఓపెన్ టెండర్ నిర్వహించనున్నట్లు వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి కలిగిన వ్యాపారులు ఓపెన్ టెండర్‌లో పాల్గొని షాప్‌ను అద్దెకు పొందేందుకు అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. టెండర్‌కు సంబంధించిన నిబంధనలు, రిజర్వ్ ధర తదితర పూర్తి వివరాల కోసం రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, (ఆర్ ఐ ఎమ్ టీ ఓ) వనపర్తి శ్రీనివాస్ గారిని సంప్రదించాలని సూచించారు.సంప్రదించవలసిన అధికారి:శ్రీనివాస్,రిజర్వ్ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ-ఎం టీ ఓ), వనపర్తి ఫోన్: 8712670604




## పెద్దమరూర్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చిన్నంబావి సెప్టెంబర్ 16 న్యూస్-:వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్దమరూర్ గ్రామంలో ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసాగా నిలుస్తోందని పెద్దమరూర్ గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య అన్నారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో పెద్దమరూర్ గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మొత్తం రూ.1,75,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహేశ్వరి, గొల్ల కర్ణయ్యకు రూ.1,20,000, శాలుబాషాకు రూ.35,000, వి. మౌనిక, వైఫ్ ఆఫ్ తిరుపతి రెడ్డికి రూ.20,000 చొప్పున చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతపాగ జయ్యమ్మ, ఉపసర్పంచ్ ఎం. నరేష్, వార్డు సభ్యులు పి. పురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంతరావు, లక్ష్మయ్య, జక్కుల తిక్కన, సురేష్ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు మంత్రి జూపల్లి కృష్ణారావుకి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కలిసిన మెండు భాస్కర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట సెప్టెంబర్ 16 రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మరియు కాబోయే మంత్రి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షులు మెండు భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు మెండు భాస్కర్ రెడ్డి యాదాద్రి జిల్లా రాజపేట మండలానికి అధిక నిధులు ఇవ్వాలని మంత్రి గారిని కోరనైనది.

## చిన్నంబావి మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి ఏర్పాటు చేయండి

చిన్నంబావి సెప్టెంబర్ 16:వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రం ఏర్పాటు అయ్యి దాదాపు 10 సంవత్సరాలు అవుతున్నా చిన్నంబాయి మండలంలోని 16 గ్రామాలకు ప్రజలు అత్యవసర, సాధారణ ఆరోగ్య సమస్యలు వచ్చినపుడు మండల కేంద్రములో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల లేకపోవడం వలన అత్యవసర సమయములో కొల్లాపూర్, వీపానగండ్లలో గల ప్రభుత్వం ఆసుపత్రులకు వెళ్ళవలసి వస్తుంది అని అందువల్ల మహిళలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, రోగులు ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ప్రజలు ఆరోగ్యపరంగా ఇబ్బంది పడకుండా అత్యవసరముగా ఎన్నికలలో మీరు చిన్నంబాయి మండల కేంద్రాణి అభివృద్ధి చేస్తాను అని ఇచ్చిన హామీమేరకు మి స్వంత మండల కేంద్రములో ప్రాథమిక వైద్యాశాల ఏర్పాటు చేసి మండల ప్రజలకు ఆరోగ్య భరోసా ఇవ్వగలరు అని అని మంత్రి జూపల్లి కృష్ణారావుకి మా తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నాను చిన్నంబాయి మండలంఅదే విధముగా మండలములోని అయ్యవారిపల్లి గ్రామములో గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం లేకపోవడం వలన గ్రామానికి 1 కిలోమీటర్ దూరములో ఉన్న రైతు వేదికలో లేదా గ్రామములోనో రచ్చకట్ట దగ్గర ప్రభుత్వ కార్యక్రములు నిర్వహిస్తున్నారు అందువలన గ్రామములోని ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు కావున మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి మా అయ్యవారిపల్లి గ్రామములో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం మంజూరు చేయగలరు అని మికు విన్నపం చేస్తున్నానుఅదే విధముగా మండలములోని అయ్యవారిపల్లి గ్రామములో గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం లేకపోవడం వలన గ్రామానికి 1 కిలోమీటర్ దూరములో ఉన్న రైతు వేదికలో లేదా ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి ఏర్పాటు చేయండి చిన్నంబాయి మండల కేంద్ర ఏర్పాటు అయ్యి దాదాపు 10 సంవత్సరాలు అవుతున్నా చిన్నంబాయి మండలంలోని 16 గ్రామాలకు ప్రజలు అత్యవసర, సాధారణ ఆరోగ్య సమస్యలు వచ్చినపుడు మండల కేంద్రములో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల లేకపోవడం వలన అత్యవసర సమయములో కొల్లాపూర్, వీపానగండ్లలో గల ప్రభుత్వం ఆసుపత్రులకు వెళ్ళవలసి వస్తుంది అని అందువల్ల




మహిళలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, రోగులు ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ప్రజలు ఆరోగ్యపరంగా ఇబ్బంది పడకుండా అత్యవసరముగా ఎన్నికలలో మీరు చిన్నంబాయి మండల కేంద్రాణి అభివృద్ధి చేస్తాను అని ఇచ్చిన హామీమేరకు మి స్వంత మండల కేంద్రములో ప్రాథమిక వైద్యాశాల ఏర్పాటు చేసి మండల ప్రజలకు ఆరోగ్య భరోసా ఇవ్వగలరు అని అని మంత్రి జూపల్లి కృష్ణారావురికి మా తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నాను టిఆర్ఎస్ రుద్రమోని ప్రశాంతి చిన్నంబాయి మండలంగ్రామములోనో రచ్చకట్ట దగ్గర ప్రభుత్వ కార్యక్రములు నిర్వహిస్తున్నారు అందువలన గ్రామములోని ప్రజలుఇబ్బందులకు గురి అవుతున్నారు కావున మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి మా అయ్యవారిపల్లి గ్రామములో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం మంజూరు చేయగలరు అనిమికు విన్నపంచేస్తున్నానులిప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి ఏర్పాటు చేయండి చిన్నంబాయి మండల కేంద్ర ఏర్పాటు అయ్యి దాదాపు 10 సంవత్సరాలు అవుతున్నా చిన్నంబావి మండలంలోని 16 గ్రామాలకు ప్రజలు అత్యవసర, సాధారణ ఆరోగ్య సమస్యలు వచ్చినపుడు మండల కేంద్రములో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల లేకపోవడం వలన అత్యవసర సమయములో కొల్లాపూర్, వీపానగండ్లలో గల ప్రభుత్వం ఆసుపత్రులకు వెళ్ళవలసి వస్తుంది అని అందువల్ల మహిళలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, రోగులు ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ప్రజలు ఆరోగ్యపరంగా ఇబ్బంది పడకుండా అత్యవసరముగా ఎన్నికలలో మీరు చిన్నంబాయి మండల కేంద్రాణి అభివృద్ధి చేస్తాను అని ఇచ్చిన హామీమేరకు మి స్వంత మండల కేంద్రములో ప్రాథమిక వైద్యాశాల ఏర్పాటు చేసి మండల ప్రజలకు ఆరోగ్య భరోసా ఇవ్వగలరు అని అని మంత్రి జూపల్లి కృష్ణారావుకి మా తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ తరుపున విజ్ఞప్తి ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి ఏర్పాటు చేయండి చిన్నంబాయి మండల కేంద్ర ఏర్పాటు అయ్యి దాదాపు 10 సంవత్సరాలు అవుతున్నా చిన్నంబాయి మండలంలోని 16 గ్రామాలకు ప్రజలు అత్యవసర, సాధారణ ఆరోగ్య సమస్యలు వచ్చినపుడు మండల కేంద్రములో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల లేకపోవడం వలన అత్యవసర సమయములో కొల్లాపూర్, వీపానగండ్లలో గల ప్రభుత్వం ఆసుపత్రులకు వెళ్ళవలసి వస్తుంది అని అందువల్ల మహిళలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, రోగులు ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ప్రజలు ఆరోగ్యపరంగా ఇబ్బంది పడకుండా అత్యవసరముగా ఎన్నికలలో మీరు చిన్నంబాయి మండల కేంద్రాణి అభివృద్ధి చేస్తాను అని ఇచ్చిన హామీమేరకు మి స్వంత మండల కేంద్రములో ప్రాథమిక వైద్యాశాల ఏర్పాటు చేసి మండల ప్రజలకు ఆరోగ్య భరోసా ఇవ్వగలరు అని అని మంత్రి జూపల్లి కృష్ణారావుకి మా తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నాను

## ఈవీఎం గోదాంను త్రైమాసిక తనిఖీ చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్




భువనగిరి సెప్టెంబర్ 16 బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ఈవీఎం/వీవీప్యాట్ గోదాం త్రైమాసిక తనిఖీలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాంను ఇంచార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఈవీఎం గోదాం సీల్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచి, ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఇతర ఎన్నికల సామగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కూడా తనిఖీ చేశారు.ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గోదాం భద్రత, పర్యవేక్షణకు సంబంధించిన ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం. కృష్ణ, డీటీటీ సురేష్ బాబు, సీనియర్ సహాయకులు కె. శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ బర్రె జహంగీర్, మజర్, బీఆర్ఎస్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఏ. ఆంజనేయులు, భువనగిరి పట్టణ అధ్యక్షులు ఏ.వి. కిరణ్ కుమార్, కార్యదర్శి రచ్చ శ్రీను, బీజేపీ నాయకులు చందా మహేందర్ గుప్తా, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, సీపీఎం నాయకురాలు భట్టుపల్లి అనురాధ, బీఎస్పీ నాయకులు భట్టు రాంచంద్రయ్యతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గణేష్ విగ్రహాల నిమగ్నం ఏర్పాట్ల పరిశీలన

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సెప్టెంబర్ 16 గోధుమకుంట వద్ద స్థల పరిశీలన చేసి గణేష్ విగ్రహాల నిమర్జన ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగింది ఈ సందర్భంగా ఆలేరు మున్సిపల్ నుండి బారికేడ్లను, క్రేన్ మరియు లైటింగ్, ఇతర అవసరమైన వసతులను ఏర్పాట్లు చేయడం కోసం ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి ఎమ్మార్వో వి అంజనేయులు సీఐ ఎం శంకర్ , ఆలేరు ఎస్ హెచ్ ఓ ఉదయ్ కిరణ్ తో చర్చించడం జరిగింది ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల నిమర్జన జరిపించేందుకు అని ఏర్పాట్లు చేయిస్తామని బీజన బాలమణి భాస్కర్ తెలిపినారు.



## గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నప్రసాదం



యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట సెప్టెంబర్ 16 అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలా సందర్భంగా అన్న ప్రసాద కార్యక్రమం విజయవంతం చెయ్యడం జరిగింది అన్న ప్రసాద దాత గద్దె బాల నర్సయ్య సిద్దమ్మ ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై . అలాగే సర్పంచ్ ఉపసర్పంచ్ పిఎసిఎస్ చైర్మన్ వార్డు మెంబర్స్ అధ్యక్షులు. మాజీ అధ్యక్షులు మాజీ సర్పంచులు తాజా మాజీ ఎంపీటీసీలు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు వివిధ పార్టీ నాయకులు ప్రజలు భక్తులు అందరు పాల్గొన్నారు. వార్డు సభ్యులు మల్యాల భరత్ ఫోటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీ.

## స్టాకు తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారిని హారిక

### రైతులకు ఎరువులు సక్రమంగా పంపిణీ



అవనిగడ్డ సెప్టెంబర్ 16 శ్రీ వార్త రైతులకు ఇఫ్కో ద్వారా ఎరువులు సక్రమంగా పంపిణీ చేశామని మండల వ్యవసాయ అధికారిని హారిక బుధవారం తెలిపారు ఇఫ్కో బజారులో రైతులకు సరిపడా ఎరువులు నిల్వలు ఉన్నాయని ఈనెల 12వ తేదీ శనివారం వరకు ఎరువుల అమ్మకం జరిగిందని 13వ తేదీ ఆదివారం 14వ తేదీ వినాయక చవితి సందర్భంగా రెండు రోజులపాటు షాపు తీయలేదని మంగళవారం రోజు నుండి మధ్యాహ్నం వరకు జరిగాయని భోజన విరామం మరియు వ్యక్తిగత కారణాలవల్ల షాపు నందు పనిచేయు అధికారి షాపు మూసివేసి సాయంత్రం 6 గంటల నుంచి అమ్మకాలు జరిపారు అన్నారు ఈ విషయంపై విచారణ జరిపిన మండల వ్యవసాయాధికారికా మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు జేఎస్ జయప్రద సదరు షాపు యజమానిని పనిచేయు వారికి రైతులకు అందుబాటులో ఉండి సక్రమంగా ఎరువులు సరఫరా చేయాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.రైతులు మంగళవారం జరిపిన నిరసనకు అనుగుణంగా బుధవారం అధికారులు స్పందించారు.

## రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.

- పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారు, బాధితుడితో మర్యాదపూర్వకంగా,మానవీయ దృక్పథంతో వ్యవహరించాలి.

- కొత్త కాలనీల్లో వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, బ్లూకోట్స్ సిబ్బంది క్రమం తప్పకుండా పర్యటించాలి.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- సెప్టెంబర్ 16 రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం వార్షిక తనిఖీలలో భాగంగా పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్, సీఐ రమేష్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అధికారులతో కలిసి మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమబద్ధంగా ఉంచడంతో పాటు, వాటికి సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేసి నిర్వహించాలని సూచించారు. రిసెప్షన్ కేంద్రం సిబ్బందితో మాట్లాడి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, సిబ్బంది బ్యారక్‌ను




తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు.స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి వ్యక్తిగత, శాఖాపరమైన అంశాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా నమోదవుతున్న నేరాలు,పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలు,విజిబుల్ పోలీసింగ్,పెట్రోలింగ్ తదితర అంశాలపై స్టేషన్ ఎస్ఐను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారు, బాధితుడితో మర్యాదపూర్వకంగా,మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు.వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ కీలకమైన ప్రాంతంలో ఉందని,హైవే,రైల్వే స్టేషన్‌తో పాటు కొత్త కాలనీలు అభివృద్ధి చెందుతున్నందున శాంతిభద్రతలు, రహదారి భద్రత, మహిళల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీపీ సూచించారు. ముఖ్యంగా రైలు, రోడ్డు మార్గాల ద్వారా జరిగే గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు నిఘా, సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.ప్రజల భాగస్వామ్యంతో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయించి, ఆస్తి నేరాల నియంత్రణలో మంచి ఫలితాలు సాధిస్తున్న పోలీస్ సిబ్బందిని సీపీ అభినందించారు. కొత్త కాలనీల్లో వృద్ధుల



భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, బ్లూకోట్స్ సిబ్బంది క్రమం తప్పకుండా పర్యటించి భద్రతా పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. వృద్ధుల భద్రత కోసం ప్రత్యేక ప్రామాణిక కార్యాచరణ విధానం ( ఎస్ఓపి ) రూపొందించి అమలు చేయాలని



ఆదేశించారు.పోలీస్ సిబ్బంది శారీరక దృఢత్వంతో పాటు పోలీస్ స్టేషన్ నిర్వహణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఐ, ఎస్ఐలకు సూచించారు. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ నిర్వహణ బాగుందని పేర్కొంటూ,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సీపీ ఆదేశించారు.

## స్థానిక ఎన్నికలకు సమన్వయంతో పనిచేయాలి...

మండల అధ్యక్షుడు మంగిన వెంకట రమణ, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి...



పోలవరం, సెప్టెంబర్ 16స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ, కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు మంగిన వెంకట రమణ, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి సూచించారు. పోలవరం మండల టీడీపీ కార్యాలయంలో మంగిన వెంకట రమణ అధ్యక్షతన కూటమి నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన జగదీశ్వరి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంచుకోవాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని సూచించారు. కూటమి నాయకులంతా ఐక్యంగా పనిచేస్తే పార్టీని మరింత బలోపేతం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు పాదం ప్రసాద్, పట్టిసీమ సొసైటీ అధ్యక్షుడు నునకాని రాంబాబు, క్లస్టర్ ఇన్‌చార్జి ఆకుల కొండబాబు, యూనిట్ ఇన్‌చార్జి పట్నాల శివనారాయణరావు, టౌన్ పార్టీ అధ్యక్షుడు పోతుల శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ కుంజం సుభాషిణి, కో-క్లస్టర్ ఇన్‌చార్జి గుబ్బ రాంబాబు, మడకం లక్ష్మి, జల్లేపల్లి నరసింహారావు, జల్లేపల్లి జతేంద్ర, చేగొండపల్లి బూత్ ఇన్‌చార్జి బోరగం బుజ్జి, దొర శివ తదితరులు పాల్గొన్నారు.ఐటీడీపీ అధ్యక్షులు కోడి శీను, కొణతల దొరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని ప్రగడపల్లి,పట్టిసీమ గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం... ఏవో కె. రాంబాబు

పోలవరం, సెప్టెంబర్ 16 ")మండలంలోని ప్రగడపల్లి,పట్టిసీమ గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రైతులతో చర్చించిన అంశములు ఏమనగా మినుము పంటలో కలుపు యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగినది.ముఖ్యంగా మినుము పంటలో పోస్ట్ ఎమర్జెన్సీ కలుపులు వాడేటప్పుడు తగినంత తేమ ఉండే విధంగా చూసుకోవాలి. నన్ను పంటలో గడ్డి జాతి కలుపు మొక్కలు, ఆకుల కలుపు మొక్కలను గమనించడం జరిగిననది సాధారణంగా మినుములో కలుపు మందులు వాడేటప్పుడు విత్తిన 15 నుండి 20 రోజుల్లోపు కలుపు మందులు వాడితే కలుపు నివారణ అవుతుంది. ఫెనోక్స్‌ప్రోప్ పి ఇతల్ 250 ఎంఎల్ లేదాక్విజాలోపాప్ ఇతల్ 400 ఎంఎల్ ఒక ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి చేనంతా తడిచే విధంగా పిచికారి చేసిన మేము పంటలో కలుపు నివారించవచ్చు.ఈ వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న ఈ పంట నమోదు కార్యక్రమం, ఎరువులు సరఫరా ఏపీ ఏఐఎంఎస్2.0 ఈ యాప్ మీద రైతులకు మండల వ్యవసాయ అధికారి కే రాంబాబు రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది హర్ష,కృష్ణ, కిరణ్ రైతులు పాల్గొన్నారు.

## కాలుష్యాన్ని తగ్గిద్దాం,ప్రకృతిని పరిరక్షిద్దాం, ఓజోన్ పొర ను కాపాడుకుందాం.. జోడాల

పోలవరం, సెప్టెంబర్ 16 (మండల తహసీల్దార్ కార్యాలయం లో ఏఎస్ఓ జోడాల వెంకట్ న్ట?తృత్వం లో కార్యాలయ సిబ్బంది అందరూ సేవ్ ఓజోన్ అని రాసిన ప్లకార్డులను పట్టుకొని పర్యావరణాన్ని రక్షించు కుందాం ఓజోన్ పొరను కాపాడుదాం అంటూ నినాదాలు చేశారు. తదనంతరం ఏఎస్ఓ జోడాల మాట్లాడుతూ సూర్యుని నుంచి వచ్చే హానికరమైన అతినీలలోహిత (ఖఎ) కిరణాల్లో ఎక్కువ భాగాన్ని ఓజోన్ పొర గ్రహించి, భూమిపై ఉన్న మనుషులు, జంతువులు, మొక్కలు సహా సమస్త జీవజాలాన్ని రక్షిస్తుంది అని అందుకే ఓజోన్ పొరను భూమికి సహజ రక్షణ కవచంగా చెప్పుకోవచ్చుఅని గతంలో క్లోరో ఫ్లోరో కార్బన్లు, హాలోన్లు వంటి ఓజోన్‌ను దెబ్బతీసే రసాయనాల వినియోగం వల్ల ఓజోన్ పొర తీవ్రంగా క్షీణించిందని దీని వల్ల హానికరమైన యూవీ కిరణాలు భూమిపైకి ఎక్కువగా చేరి చర్మ క్యాన్సర్, కంటి శుక్లాలు వంటి ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాలు కలిసి మాంట్రియల్ ప్రోటోకాల్ను రూపొందించాయి. 1987 సెప్టెంబర్ 16న ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి అని దాని గుర్తుగా ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 16ను అంతర్జాతీయ ఓజోన్ పొర సంరక్షణ దినోత్సవంగా ప్రకటించింది అని అన్నారు. ప్రతీ ప్రపంచ పౌరుడు పర్యావరణాన్ని రక్షిశేచే చెట్లను నాటి ప్లాస్టిక్ ను వాడటం మానేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్లు సాంబశివరావు, హరీష్, ఆర్. ఐ విన్ను బాబు, సీనియర్ సహాయకులు నల్లరాజు, గ్రామ రెవిన్యూ అధికారులు, రెవిన్యూ సహాయకులు మనోహర్, జానీ, నానీ, కార్యాలయ సిబ్బంది ఆపరేటర్ లు సత్యనారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు

## మక్తల్‌లో మండల స్థాయి బాలికల క్రీడా పోటీలు ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 16 మక్తల్ పట్టణం లో రాష్ట్ర క్రీడ శాఖ, అనుబంధ శాఖ ల మంత్రి డా. వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ పట్టణంలోని మినీ స్టేడియంలో బాలబాలికలకు మండల స్థాయి అండర్-14, అండర్-17 క్రీడా పోటీలు నిర్వహించారు.క్రీడా పోటీలను మక్తల్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి వాకిటి మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె క్రీడాకారిణులను పరిచయం చేసుకుని,



పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వాకిటి మానస మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి చూపించి తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.ఈ మండల స్థాయి క్రీడా పోటీల్లో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ఖాజా అమీరొద్దీన్ , ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల పి ఈ టీ లు, క్రీడా శిక్షకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు పి ఈ టీ లు, కోచ్‌లు మరియు ఉపాధ్యాయుల కృషి మరువలేనిది ఈ సందర్భంగా వారిని ప్రశంసించారు.

## చింతల చెరువు కబ్జా పర్వం: ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారుల జోరు నిద్ర..



కౌటాల మండలం టాటి నగర్ సెప్టెంబర్ 16 సాగుతున్న అన్యాక్రాంతం?కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలో నిబంధనలకు తూట్లు పొడుస్తూ చెరువు భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. తాటిగర్ గ్రామానికి చెందిన రైతు రత్నం తిరుపతి వెల్లడించిన వివరాల ప్రకారం.. కౌటల మండలంలోని మొగొడ్ దగడ్ చింతల చెరువు పరిధిలోని లోపలి, బయటి భూములను కోల్పోయి నష్టపరిహారం అందుకున్న కొందరు రైతులు, అదే భూములను మళ్లీ కబ్జా చేసి అక్రమ పంటలు పండిస్తున్నారు. చెరువు భూములు ఆక్రమణకు గురవుతున్న వైనంపై కాగజ్ నగర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డీ.ఈ, ఈ.ఈ అధికారులకు బాధితులు గత ఏడాది కాలంగా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన కన్పించడం లేదు. క్షేత్రస్థాయిలో అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నా సంబంధిత శాఖాధికారులు మాత్రం మొద్దునిద్ర వీడటం లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, చింతల చెరువు కబ్జా భూములపై పూర్తిస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని, అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై శాఖాపరమైన విచారణ జరిపించాలని కోరుతున్నారు.

# ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికల నిలుపుదలకు వైసీపీ కోర్టులను ఆశ్రయిస్తోంది : ప్రత్తిపాటి

చిలకలూరిపేట పట్టణంలో జరిగిన అభివృద్ధి అంతా టీడీపీ చేసిందే.

ప్రజామద్దతుతో స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీలు ఘనవిజయం సాధిస్తాయి.

గెలుపు అసాధ్యమని తెలిసే వైసీపీ ఎన్నికలకు అడ్డు తగులుతోంది.

కుటుంబ సాధికార సారథులు మనసుపెట్టి పనిచేస్తే వైసీపీ డిపాజిట్లు గల్లంతే.

పట్టణ యూనిట్, క్లస్టర్, బూత్ ఇన్ ఛార్జులు కుటుంబ సాధికార సారథుల సమావేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి.




చిలకలూరిపేట : సెప్టెంబర్ 10(జిల్లా ప్రతినిధి:-సంక్షేమ పథకాల్లో అర్హుల గుర్తింపు.. అభివృద్ధి పనులపై విస్తృత ప్రచారం.. రెండేళ్ల పాలన విజయాలు.. ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత



చంద్రబాబు పనితీరు వంటి అంశాలే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తాయని ఎమ్మెల్యే ప్రత్తిపాటి తెలిపారు. ప్రజల్లో పార్టీ ఇమేజ్, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగిందని, దాన్ని ఓట్లుగా మార్చడంలో యూనిట్, క్లస్టర్, బూత్ ఇన్ ఛార్జులు, కుటుంబ సాధికార సారథులు కీలక పాత్ర పోషించాలని ఆయన స్పష్టంచేశారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని యూనిట్, క్లస్టర్, బూత్ ఇన్ ఛార్జులు, కుటుంబసాధికార సారథులతో ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు కీలక సూచనలు చేశారు.

### కే.ఎస్.ఎస్ ల పనితీరే విజయావకాశాలు మెరుగుపరుస్తుంది...

చిలకలూరిపేట మున్సిపాలిటీలో గెలవలేమని తెలిసే ఎన్నికలు ఆపాలన్న దురుద్దేశంతో వైసీపీ కోర్టుల్లో తప్పుడు కేసులు వేస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. స్థానిక ఎన్నికలు ఆపాలన్న లక్ష్యంతో వైసీపీ ఉంటే.. ప్రజామద్దతుతో ప్రతి ఎన్నికలో విజయం సాధించాలన్న పట్టుదలతో కూటమి పార్టీలు ఉన్నాయన్నారు. ఈ రెండేళ్లలో పట్టణంలో చేసిన అభివృద్ధి ఒకెత్తు అయితే, ఇటీవల రూ.65 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు మరో ఎత్తని, అవన్నీవేగంగా పూర్తయ్యేలా యంత్రాంగం పనిచేస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. కుటుంబ సాధికార సారథులు ప్రతి వార్డులో పార్టీ విజయావకాశాలు మెరుగుపరచాలని, ఆదిశగా ఇప్పటినుంచే ప్రత్యేక కార్యాచరణ చేపట్లాలని ఎమ్మెల్యే సూచించారు. యూనిట్, క్లస్టర్లు, బూత్ ఇన్ ఛార్జులు ఎవరి పరిధిలో వారు క్షేత్రస్థాయిలో మంచి పనితీరు కనబరచాలన్నారు. అభిప్రాయబేధాలు, వ్యక్తిగత ఆలోచనలు పక్కన పెట్టి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసే వారికే భవిష్యత్ లో మంచి అవకాశాలు లభిస్తాయన్నారు.

### మనసు పెట్టి పనిచేస్తే పట్టణంలో వైసీపీ గల్లంతే..

వార్డుల పునర్విభజనపై ప్రజల్లో అభ్యంతరాలు వ్యక్తమైతే, వెంటనే వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా, పార్టీ శ్రేణులు వాళ్ళకి అవగాహన కల్పించాలన్నారు. చిలకలూరిపేట పట్టణంలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప.. మరే నాయకుడు, పార్టీ ఏమీ చేసింది లేదన్నారు. కుటుంబ సాధికార సారథులు (కే.ఎస్.ఎస్) ప్రతి ఓటర్ నాడిని పసిగట్టి పనిచేయాలని, 48 వార్డుల్లో ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరిలో కూటమిపాలనపై సానుకూలత ఏర్పడాలని, ఓటర్ల అభిమానం ఓట్ల రూపంలో కనిపించాలని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ప్రధాన పాత్ర పోషించాల్సింది కే.ఎస్.ఎస్ లేనని, వాళ్ళు మనసుపెట్టి పనిచేస్తే పట్టణంలో వైసీపీ డిపాజిట్లు గల్లంతవుతాయన్నారు.సమావేశంలో నియోజకవర్గ అబ్జార్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, అమర రమాదేవి, పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, యూనిట్, బూత్, ఇంచార్జిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలోనూ టీడీపీ పైచేయి సాధించాలి : ప్రత్తిపాటి

జగన్.. వైసీపీ దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా ఆధారాలతో తిప్పికొట్టాలి.

రెండేళ్ల కూటమి ప్రభుత్వ విజయాలు.. సంక్షేమపథకాలపై విస్తృత ప్రచారం అవసరం




చిలకలూరిపేట : సెప్టెంబర్ 16( జిల్లా ప్రతినిధి:- 14-19లో చేసిన అభివృద్ధి, మంచిని ప్రజలకు చెప్పుకోలేక ఓటమి పాలయ్యాం సాధారణ కార్యకర్తలు కూడా టెక్నాలజీపై పట్టు సాధించాలి. అధినేత చంద్రబాబు ఎప్పుడూ నిత్య విద్యార్థే. ఆయన నాయకత్వం, మార్గనిర్దేశకత్వంలో మనం నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. టీడీపీ కేడర్ 'సోషల్' వేదికలపైనా ప్రత్యర్థులపై పైచేయి సాధించాలి. నియోజవకర్గ స్థాయి ఐ-టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ






శ్రేణులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి దిశానిర్దేశం.నియోజకవర్గ టీడీపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో, ప్రజల్లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తూ అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని, అంతకంటే మెరుగ్గా సోషల్ మీడియాలోనూ మంచి విజయాలు సాధించాలని, కాలానికి అనుగుణంగా టెక్నాలజీపై పట్టు సాధించి, పార్టీలో ప్రత్యేక స్థానం సంపాదించాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.బుధవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ఐ-టీడీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఐ-టీడీపీ సభ్యులకు ప్రత్తిపాటి పలు కీలక సూచనలు చేశారు.

### ఐ-టీడీపీ సభ్యులు సోషల్ యుద్ధంలో విరామం లేకుండా పోరాడాలి..

టీడీపీ అనుబంధ విభాగాల్లో ఐ-టీడీపీకి ప్రత్యేక స్థానముందని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో ఎప్పుడూ ముందుండే టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలు, వేగానికి అనుగుణంగా ఐ-టీడీపీ విభాగం పనితీరు మెరుగుపడాలని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. 2014-19 మధ్య సాధించిన విజయాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు చేరువ చేయడంలో వెనుకబడ్డామని, వైసీపీ దుష్ప్రచారాన్ని నిలువరించలేకపోవడంతో ఓడిపోయామని ఆయన తెలిపారు. అటువంటి పరిస్థితి మరలా ఎప్పటికీ రాకూడదని, వైసీపీ దుష్ప్రచారాన్ని ఎండగడుతూనే.. ఈ రెండేళ్లలో మన నాయకుడు, మన పార్టీ సాధించిన విజయాల్ని ప్రజల మనసుల్లో నాటుకుపోయేలా చేయాలని ప్రత్తిపాటి ఐ-టీడీపీ సభ్యులకు సూచించారు. కూటమి పార్టీలను సమన్వయం చేసుకుంటూ, మిత్రధర్మానికి కట్టుబడే, టీడీపీ ప్రతిష్ట పెంచుకోవాలన్నారు. సాధారణ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోరాటం చేస్తారని, ఐ-టీడీపీ సభ్యులు మాత్రం 'సోషల్' యుద్ధంలో విరామం లేకుండా పోరాడాలన్నారు. అంకితభావం, పట్టుదల, నిబద్ధతతో పనిచేసే ఐ-టీడీపీ ముందు.. వైసీపీ పెయిడ్ విభాగాలు నిలువలేవని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. మెగా డీఎస్సీ సహా ప్రభుత్వం సాధించిన ప్రతి విజయంపైనా వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని, ఎప్పటికప్పుడు జగన్ ఆలోచనలకు చెక్ పెడితేనే, మనం పైచేయి సాధించగలమన్నారు. ప్రజలకు నచ్చేలా, పార్టీ మెచ్చేలా మంచి కంటెంట్ తో సోషల్ మీడియాలో ప్రత్యేక గుర్తింపు పొందితే, పార్టీ గుర్తింపు దానికదే లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి టీడీపీ అధినేత చంద్రబాబు నాయకత్వం, మార్గ నిర్దేశకత్వం, ఆలోచనలు, అనుభవం నుంచి మనం ఎంతో నేర్చుకోవచ్చని, ఆయన నిత్య విద్యార్థి అని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రానికి, ప్రజలకు కలిగే మేలు, భవిష్యత్ తరాలు పొందే లబ్ధిని పార్టీశ్రేణులే ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు శివ కృష్ణ, మారెళ్ళ అప్పారావు, పిల్లి కోటేశ్వరరావు, అమరా మణి, బాలాజీ సింగ్, ఐటీడీపీ సభ్యులు పాల్గొన్నారు.

# రక్తంలో షుగర్ పెరిగితే డయాబెటిస్ ఉన్నట్టేనా?.. వాస్తవాలేంటి?

**డయాబెటిస్ లేనివారిలోనూ రక్తంలో చక్కెర తాత్కాలికంగా పెరిగే ఛాన్స్**

**ఆహారం, ఒత్తిడి, నిద్రలేమి దీనికి కారణం కావచ్చంటున్న వైద్య నిపుణులు**

**కఠినమైన వ్యాయామం తర్వాత కూడా షుగర్ లెవల్స్ తాత్కాలికంగా పెరుగుతాయని వెల్లడి**

**పదేపదే రీడింగ్స్ ఎక్కువగా వస్తేనే వైద్యుడిని సంప్రదించాలని సూచన**



తరచూ షుగర్ పెరగడం ప్రీడయాబెటిస్‌కు తొలి సంకేతం కావొచ్చని వ్యాఖ్య

రక్తంలో చక్కెర (గ్లూకోజ్) స్థాయిలు అకస్మాత్తుగా పెరగడాన్ని చాలామంది డయాబెటిస్‌గా భావిస్తుంటారు. కానీ, డయాబెటిస్ లేని ఆరోగ్యవంతులలో కూడా షుగర్ లెవల్స్ తాత్కాలికంగా పెరగడం సాధారణమేనని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుంది? ఎంత తరచుగా పెరుగుతుంది? తిరిగి సాధారణ స్థాయికి వస్తుందా లేదా? అనేదే ముఖ్యమైన విషయం. మనం తినే ఆహారం, చేసే వ్యాయామం, నిద్రపోయే సమయం, అనుభవించే ఒత్తిడి వంటి అనేక అంశాల ఆధారంగా మన శరీరం గ్లూకోజ్ స్థాయిలను నిరంతరం సర్దుబాటు చేసుకుంటుంది. అందుకే ఒక్కసారి రీడింగ్ ఎక్కువగా వచ్చినంత మాత్రాన డయాబెటిస్ ఉందని నిర్ధారించుకోలేం.

ఆహారం, ఒత్తిడి కీలక పాత్ర

మనం పిండిపదార్థాలు (కార్బోహైడ్రేట్లు) ఉన్న ఆహారం తీసుకున్నప్పుడు, జీర్ణవ్యవస్థ వాటిని గ్లూకోజ్‌గా విడగొడుతుంది. ఈ గ్లూకోజ్ రక్తంలో కలిసి షుగర్ స్థాయిలను పెంచుతుంది. దీనికి ప్రతిస్పందనగా క్లోమం ఇన్సులిన్‌ను విడుదల చేస్తుంది. ఈ ఇన్సులిన్ రక్తంలోని గ్లూకోజ్‌ను కండరాలు, ఇతర కణజాలాల్లోకి చేరవేసి శక్తిగా మార్చడంలో సహాయపడుతుంది. తెల్ల అన్నం, బంగాళాదుంపలు, తీపి పానీయాలు వంటివి షుగర్ లెవల్స్‌ను వేగంగా పెంచుతాయి. అదే సమయంలో ఫైబర్ ఎక్కువగా ఉండే కూరగాయలు, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన ఆహారం తీసుకుంటే గ్లూకోజ్ నెమ్మదిగా రక్తంలో కలుస్తుంది.

అంతేగాక తీవ్రమైన ఒత్తిడికి గురైనప్పుడు కూడా షుగర్ రీడింగ్స్ ఎక్కువగా ఉండొచ్చు. ఒత్తిడి సమయంలో కార్టిసాల్, అడ్రినలిన్ వంటి హార్మోన్లు విడుదలవుతాయి. ఇవి కాలేయంలో నిల్వ ఉన్న గ్లూకోజ్‌ను రక్తంలోకి విడుదల చేయమని సంకేతాలిస్తాయి. ఇది శరీర సహజ ప్రతిస్పందన అయినప్పటికీ, తాత్కాలికంగా షుగర్ లెవల్స్ పెరుగుతాయి. అనారోగ్యం, జ్వరం, నిద్రలేమి వంటివి కూడా ఇన్సులిన్ పనితీరును ప్రభావితం చేసి గ్లూకోజ్ స్థాయిలను పెంచుతాయి.

వ్యాయామం, మందుల ప్రభావం

ఏరోబిక్స్ వంటి వ్యాయామాలు సాధారణంగా రక్తంలో చక్కెరను తగ్గించడానికి సహాయపడతాయి. అయితే, కఠినమైన వ్యాయామం చేసినప్పుడు శరీరం శక్తి కోసం అడ్రినలిన్‌ను విడుదల చేస్తుంది. ఇది కాలేయం నుండి ఎక్కువ గ్లూకోజ్‌ను రక్తంలోకి పంపేలా చేస్తుంది. ఫలితంగా వ్యాయామం తర్వాత కొంతసేపు షుగర్ లెవల్స్ పెరిగినట్టు కనిపించవచ్చు. అయితే, క్రమం తప్పని వ్యాయామం దీర్ఘకాలంలో ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. కొన్ని రకాల మందులు, ముఖ్యంగా స్టెరాయిడ్స్ వంటివి కూడా గ్లూకోజ్ స్థాయిలను పెంచుతాయి. కొత్త మందులు వాడిన తర్వాత రీడింగ్స్ తరచుగా ఎక్కువగా ఉంటే, మీరే మందులు ఆపకుండా వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం.

ఎప్పుడు తీవ్రంగా పరిగణించాలి?

ఒక్కసారి రీడింగ్ ఎక్కువగా వచ్చినంత మాత్రాన కంగారు పడాల్సిన పనిలేదు. కానీ, తరచుగా రీడింగ్స్ ఎక్కువగా వస్తుంటే, దానికి తోడు అధిక దాహం, తరచుగా మూత్రవిసర్జన, కారణం లేకుండా బరువు తగ్గడం, తీవ్రమైన అలసట, దృష్టి మసకబారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. పదేపదే గ్లూకోజ్ స్థాయిలు పెరగడం అనేది శరీరం ఇన్సులిన్‌కు తక్కువగా స్పందిస్తుందనడానికి సంకేతం. దీన్నే 'ప్రీడయాబెటిస్' అంటారు. ఈ దశలో లక్షణాలు కనిపించకపోవచ్చు.

అందుకే అధిక బరువు, కుటుంబంలో డయాబెటిస్ చరిత్ర, అధిక రక్తపోటు వంటి ప్రమాద కారకాలు ఉన్నవారు పరీక్షలు చేయించుకోవడం మంచిది. వైద్యులు ఫాస్టింగ్ బ్లడ్ గ్లూకోజ్, ఎహెచ్1ఏ వంటి పరీక్షలు చేసి గత 2-3 నెలల సగటు గ్లూకోజ్ స్థాయిలను అంచనా వేస్తారు. అంతిమంగా ఒక షుగర్ రీడింగ్ అనేది కేవలం ఒక కొలమానం మాత్రమే, అదే వ్యాధి నిర్ధారణ కాదు. తరచుగా రీడింగ్స్ ఎక్కువగా ఉంటేనే దాన్ని తీవ్రంగా పరిగణించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# సూక్ష్మ పోషకాలు: ఏవి ఎందుకు అవసరమో తెలుసుకోండి!

**శరీరానికి తక్కువ మోతాదులో అవసరమయ్యే విటమిన్లు, ఖనిజాలే సూక్ష్మ పోషకాలు**

**రోగనిరోధక శక్తి, ఎముకల ఆరోగ్యం, శక్తి ఉత్పత్తికి ఇవి అత్యంత కీలకం**

**విటమిన్ ఎ కంటి చూపుకు, ఐరన్ రక్త వృద్ధికి, కాల్షియం ఎముకల పటిష్ఠతకు అవసరం**



సమతుల ఆహారం ద్వారానే ఈ పోషకాలను తగినంతగా పొందడం సాధ్యం

మన శరీరం ఒక సంక్లిష్టమైన యంత్రం లాంటిది. ఇది సక్రమంగా పనిచేయాలంటే కేవలం పిండిపదార్థాలు, ప్రోటీన్లు, కొవ్వులు వంటి స్థూల పోషకాలు మాత్రమే సరిపోవు. వాటితో పాటు చాలా తక్కువ పరిమాణంలో అవసరమయ్యే విటమిన్లు, ఖనిజ లవణాలు కూడా అత్యంత కీలకం. వీటినే సూక్ష్మ పోషకాలు అని పిలుస్తారు. ఇవి మన శరీరానికి నేరుగా శక్తిని ఇవ్వకపోయినా, జీవక్రియలు సజావుగా సాగడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, అవయవాల పనితీరులో కీలక పాత్ర పోషిస్తాయి. రోజువారీ ఆహారంలో మనం తీసుకునే పదార్థాల ద్వారానే వీటిని పొందగలం. మన ఆరోగ్యానికి అత్యవసరమైన కొన్ని ముఖ్యమైన సూక్ష్మ పోషకాలు, వాటి ఉపయోగాలు, అవి లభించే ఆహార పదార్థాల జాబితా ఇక్కడ ఉంది.

విటమిన్లు:

విటమిన్ ఎ: ఇది కంటి చూపును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రేచీకటి వంటి సమస్యలను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. క్యారెట్లు, గుమ్మడికాయ, చిలగడదుంప, ఆకుకూరల్లో ఇది పుష్కలంగా లభిస్తుంది.

విటమిన్ బి12: శరీరంలో ఎర్ర రక్త కణాల తయారీకి, నరాల వ్యవస్థ పనితీరుకు ఇది చాలా అవసరం. డీఎన్ఏ సంశ్లేషణలోనూ దీనిది ముఖ్యమైన పాత్ర. శాకాహారులలో దీని లోపం ఎక్కువగా కనిపిస్తుంది. పాలు, గుడ్లు, చేపలు, మాంసం వంటి వాటిలో ఇది లభిస్తుంది.

ఫోలేట్ (విటమిన్ బి9): గర్భిణులకు ఇది అత్యంత ముఖ్యమైన విటమిన్. కణ విభజన, డీఎన్ఏ తయారీ, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి ఫోలేట్ అవసరం. ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, శనగల్లో ఇది సమృద్ధిగా ఉంటుంది.

విటమిన్ సి: ఇది ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. చర్మం, ఎముకలు, కండరాలను కలిపి ఉంచే కొల్లాజెన్ తయారీకి ఇది కీలకం. శరీరం ఐరన్‌ను గ్రహించడానికి కూడా సహాయపడుతుంది. ఉసిరి, జామ, నారింజ, నిమ్మ వంటి పండ్లలో ఇది అధికంగా ఉంటుంది.



విటమిన్ డి: 'సన్‌షైన్ విటమిన్' అని పిలిచే ఇది, శరీరం కాల్షియంను గ్రహించడానికి చాలా అవసరం. ఎముకలు, దంతాల పటిష్ఠతకు, కండరాల పనితీరుకు ఇది కీలకం. సూర్యరశ్మి ద్వారా శరీరం దీన్ని తయారు చేసుకుంటుంది. కొవ్వు ఉన్న చేపలు, గుడ్లలోనూ లభిస్తుంది.

విటమిన్ ఇ: ఇది కూడా ఒక యాంటీఆక్సిడెంట్. శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నష్టం నుంచి కాపాడుతుంది. చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది. బాదం, వేరుశనగ, పొద్దుతిరుగుడు విత్తనాలలో ఇది ఎక్కువగా ఉంటుంది.

విటమిన్ కె: రక్తం గడ్డకట్టే ప్రక్రియలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. గాయాలు తగిలినప్పుడు అధిక రక్తస్రావాన్ని నివారిస్తుంది. ఎముకల ఆరోగ్యానికి కూడా ఇది చాలా అవసరం. ఆకుపచ్చని ఆకుకూరలు, బ్రోకలీలో విటమిన్ కె సమృద్ధిగా దొరుకుతుంది.

ఖనిజాల లవణాలు

ఐరన్: శరీరంలో హిమోగ్లోబిన్ తయారీకి ఐరన్ అత్యంత కీలకం. ఇది ఊపిరితిత్తుల నుంచి శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను రవాణా చేస్తుంది. దీని లోపం వల్ల రక్తహీనత వస్తుంది. ఆకుకూరలు, పప్పులు, మాంసం, బెల్లంలో ఇది అధికంగా లభిస్తుంది.

కాల్షియం: ఎముకలు, దంతాల నిర్మాణానికి, వాటి పటిష్ఠతకు కాల్షియం ప్రధాన ఆధారం. కండరాల సంకోచ వ్యాకోచాలకు, నరాల పనితీరుకు కూడా ఇది అవసరం. పాలు, పెరుగు, నువ్వులు, రాగి వంటి వాటిలో కాల్షియం పుష్కలంగా దొరుకుతుంది.

మెగ్నీషియం: శరీరంలో జరిగే వందలాది జీవక్రియలకు మెగ్నీషియం అవసరం. శక్తి ఉత్పత్తి, కండరాలు, నరాల పనితీరును నియంత్రిస్తుంది. గింజలు, విత్తనాలు, ఆకుకూరలలో ఇది సమృద్ధిగా ఉంటుంది.

జింక్: రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి జింక్ చాలా ముఖ్యం. గాయాలు త్వరగా మానడానికి, డీఎన్ఏ, ప్రొటీన్ల సంశ్లేషణకు సహాయపడుతుంది. పప్పులు, గింజలు, మాంసంలో జింక్ లభిస్తుంది.

అయోడిన్: థైరాయిడ్ గ్రంథి సరైన రీతిలో పనిచేయడానికి, థైరాయిడ్ హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి అయోడిన్ అవసరం. అయోడైజ్డ్ ఉప్పు, సముద్రపు చేపలలో ఇది ఉంటుంది.

పొటాషియం: శరీరంలోని ద్రవాల సమతుల్యతను కాపాడటంలో, నరాల సంకేతాలను ప్రసారం చేయడంలో, కండరాల పనితీరులో ఇది సహాయపడుతుంది. అరటిపండు, బంగాళాదుంప, పప్పు ధాన్యాలలో ఇది ఎక్కువగా దొరుకుతుంది.

సెలీనియం: ఇది కూడా ఒక యాంటీఆక్సిడెంట్. థైరాయిడ్ పనితీరుకు, కణాలను నష్టం నుంచి కాపాడటానికి సహాయపడుతుంది. చేపలు, గుడ్లు, గింజలలో సెలీనియం లభిస్తుంది.

కాబట్టి, మన రోజువారీ ఆహారంలో రంగురంగుల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, గింజలు చేర్చుకోవడం ద్వారా ఈ సూక్ష్మ పోషకాలను తగినంతగా పొంది, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చు. ఆరోగ్యమే మహాభాగ్యం అని గుర్తుంచుకోవాలి.

# జిమ్ చేస్తున్నారా? హెల్తీగా తింటున్నారా? అయినా హార్ట్ ఎటాక్ రావొచ్చు.. కారణమేంటంటే!

జిమ్‌కు వెళ్తున్నారు.. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తున్నారు.. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటున్నారు.. బరువు కూడా అదుపులోనే ఉంది. మరి గుండెకు ఎలాంటి ప్రమాదం ఉండదని అనుకుంటున్నారా? అది పూర్తిగా నిజం కాదు. బయటికి ఎంతో ఫిట్‌గా కనిపించే వ్యక్తుల్లోనూ గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇందుకు ప్రధాన కారణాల్లో ఒకటి.. శరీరంలో నిశ్శబ్దంగా పెరిగే అధిక కొలెస్ట్రాల్!

భారత్‌లో ముఖ్యంగా యువతలో గుండెపోటు కేసులు పెరుగుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. సాధారణంగా అధిక బరువు, వ్యాయామం లేకపోవడం, ధూమపానం వంటి వాటినే గుండెపోటుకు ప్రధాన కారణాలుగా భావిస్తాం. అయితే ఫిట్‌నెస్ ఒక్కటే గుండె ఆరోగ్యానికి పూర్తి రక్షణ ఇవ్వదని నిపుణులు చెబుతున్నారు.

ఫిట్‌గా ఉన్నా.. గుండెకు ముప్పు ఎలా?

ఓ 44 ఏళ్ల వ్యక్తిని ఉదాహరణగా తీసుకుంటే.. అతను క్రమం తప్పకుండా హాఫ్ మారథాన్‌లో పాల్గొనేవాడు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేవాడు. ధూమపానం చేసేవాడు కాదు. బరువు కూడా సాధారణంగానే ఉండేది. అయితే పరుగెత్తుతున్న సమయంలో ఛాతిలో అసౌకర్యం కలగడంతో వైద్యులను సంప్రదించాడు. సాధారణ పరీక్షల్లో పెద్దగా సమస్య కనిపించలేదు. కానీ రక్త పరీక్షలో ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్ 190 ఎమ్జీ/డీఎల్‌గా తేలింది. తదుపరి పరీక్షల్లో గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనుల్లో ఏకంగా 90 శాతం బ్లాకేజీ ఉన్నట్లు గుర్తించారు. చివరకు అతనికి యాంజియోప్లాస్టీ చేయాల్సి వచ్చింది.

కొలెస్ట్రాల్ అంటే లావు మాత్రమే కాదు!

కొలెస్ట్రాల్ గురించి చాలామందిలో ఒక అపోహ ఉంది. శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉంటేనే కొలెస్ట్రాల్ పెరుగుతుందని భావిస్తారు. కానీ అది నిజం కాదు. కొలెస్ట్రాల్‌లో ఎక్కువ భాగాన్ని మన శరీరమే, ముఖ్యంగా కాలేయం, ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల సన్నగా ఉన్నవారిలోనూ కొలెస్ట్రాల్ స్థాయిలు ప్రమాదకరంగా పెరగవచ్చు.

ముఖ్యంగా ఫ్యామిలియల్ హైపర్‌కొలెస్టెరోలీమియా వంటి జన్యుపరమైన పరిస్థితులు ఉన్నవారిలో మంచి ఆహారం తీసుకున్నా, రోజూ వ్యాయామం చేసినా ఎల్‌డీఎల్ స్థాయిలు అధికంగా ఉండొచ్చు.

అసలు ప్రమాదం ఏంటంటే..

అధిక కొలెస్ట్రాల్‌ను 'సైలెంట్ కిల్లర్' అని ఎందుకు అంటారు. అది పెరుగుతున్నప్పుడు సాధారణంగా ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించవు. రక్తంలో అధికంగా ఉన్న ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్ క్రమంగా ధమనుల గోడల్లో పేరుకుపోతుంది. కాలక్రమంలో అక్కడ ఫ్లాక్ ఏర్పడి రక్తనాళాలను ఇరుకుగా చేస్తుంది. గుండెకు రక్త సరఫరా తగ్గే వరకు చాలామందికి తమ శరీరంలో ఏం జరుగుతుందో తెలియకపోవచ్చు.



ఛాతినొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అసాధారణ అలసట వంటి లక్షణాలు కనిపించే సమయానికి సమస్య ఇప్పటికే ముదిరి ఉండొచ్చు. కొందరిలో అయితే హార్ట్ ఎటాక్ రావడమే మొదటి హెచ్చరికగా మారుతుంది.

భారతీయులకు మరింత జాగ్రత్త అవసరం

భారతీయుల్లో ఇతర పాశ్చాత్య జనాభాతో పోలిస్తే తక్కువ వయసులోనే కరోనరీ ఆర్టరీ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అందుకే చిన్న వయసులో ఉన్నాం, ఫిట్‌గా ఉన్నాం, జిమ్ చేస్తున్నాం కాబట్టి గుండె విషయంలో ఎలాంటి పరీక్షలు అవసరం లేదనుకోవడం సరికాదు. ముఖ్యంగా కుటుంబంలో చిన్న వయసులోనే గుండెజబ్బులు వచ్చిన చరిత్ర ఉంటే మరింత అప్రమత్తంగా ఉండాలి.

30 ఏళ్లకే కొలెస్ట్రాల్ పరీక్ష?

నిపుణుల సూచన ప్రకారం కొలెస్ట్రాల్ స్థాయిలను చిన్న వయసులోనే పరీక్షించుకోవడం మంచిది. సాధారణ లిపిడ్ ప్రొఫైల్ ద్వారా ఎల్‌డీఎల్, హెచ్‌డీఎల్, ట్రైగ్లిజరైడ్స్ వంటి ముఖ్యమైన వివరాలు తెలుసుకోవచ్చు. అవసరాన్ని బట్టి వైద్యులు లైపోప్రొటీన్(ఏ), ఛాజూశీదీ, ఎల్‌డీఎల్ పార్టికల్ టెస్టింగ్, సీఏసీ స్కోరింగ్ వంటి అదనపు పరీక్షలను సూచించవచ్చు. ముఖ్యంగా కుటుంబ చరిత్ర, వయసు, ఇతర ఆరోగ్య పరిస్థితులను బట్టి ఏ పరీక్ష అవసరమో వైద్యుడే నిర్ణయించాలి.

వ్యాయామం ఆపేయాలా? అస్సలు కాదు!

అధిక కొలెస్ట్రాల్ ప్రమాదం ఉందని తెలుసుకున్నంత మాత్రాన వ్యాయామాన్ని ఆపేయాల్సిన అవసరం లేదు. వ్యాయామం, సమతుల ఆహారం, సరైన బరువు.. ఇవన్నీ గుండె ఆరోగ్యానికి ముఖ్యమైనవే. అయితే అవి మాత్రమే సరిపోవు. వాటితో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం కూడా అవసరం. బయటికి కనిపించే ఫిట్‌నెస్ మన ఆరోగ్యానికి ఒక భాగం మాత్రమే. రక్తంలో దాగి ఉన్న కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తెలుసుకోవాలి.

**గమనిక:** ఈ సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. వైద్య సలహాకు ప్రత్యామ్నాయంగా భావించొద్దు. ఎలాంటి ఆరోగ్య సమస్యలున్నా వైద్యులను సంప్రదించాలి.

# తిన్నది వంటపట్టడం లేదా?

**రోజూ ఇలా చేయండి!**

**ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ కోసం నిపుణులు సూచిస్తున్న సాధారణ అలవాట్లు**

**ఆహారాన్ని నెమ్మదిగా, బాగా నమిలి తినాలి**

**భోజనానికి, నిద్రకు మధ్య కనీసం రెండు గంటల విరామం అవసరం**

**తిన్న వెంటనే కాసేపు నెమ్మదిగా నడవడం జీర్ణక్రియకు మేలు**

**తగినంత నీరు తాగడం, మితంగా తినడం చాలా ముఖ్యం**

వ ం న ం తీసుకునే ఆహారం శరీరానికి శక్తినివ్వాలి. కానీ, ఆధునిక జీవనశైలిలో చాలామందికి తిన్నది సరిగ్గా జీర్ణం కాక గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు సర్వసాధారణం అయ్యాయి. మనం తినే పద్ధతిలో కొన్ని చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా ఈ ఇబ్బందులను సులభంగా అధిగమించవచ్చు. తిన్న ఆహారం సక్రమంగా వంటపట్టి, శరీరం ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడే ముఖ్యమైన అలవాట్ల గురించి తెలుసుకుందాం.



1. నెమ్మదిగా నమిలి తినడం

జీర్ణప్రక్రియ కడుపులో కాదు, నోట్లోనే మొదలవుతుంది. ఆహారాన్ని ఎంత బాగా నమిలితే, లాలాజలంలోని ఎంజైమ్‌లతో అంత బాగా కలిసి చిన్న ముక్కలుగా మారుతుంది. దీనివల్ల కడుపుపై భారం తగ్గి, జీర్ణక్రియ సులభమవుతుంది. చాలామంది హడావుడిగా, సరిగ్గా నమలకుండా మింగేస్తుంటారు. దీనివల్ల పెద్ద ఆహార ముక్కలను అరిగించడానికి జీర్ణాశయం తీవ్రంగా శ్రమించాల్సి వస్తుంది. ఫలితంగా అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే ప్రతి ముద్దను కనీసం 20 నుంచి 30 సార్లు నమిలి తినడం అలవాటు చేసుకోవాలి. ఇది త్వరగా కడుపు నిండిన భావన కలిగించి, అతిగా తినడాన్ని కూడా నియంత్రిస్తుంది.

2. సమయపాలన పాటించడం

మన శరీరానికి ఒక జీవ గడియారం (బయోలాజికల్ క్లాక్) ఉంటుంది. రోజూ ఒకే సమయానికి భోజనం చేయడం వల్ల, ఆ సమయానికి జీర్ణరసాలు సక్రమంగా విడుదలై జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. సమయం కాని సమయాల్లో తినడం, భోజనం మానేయడం జీర్ణవ్యవస్థను గందరగోళానికి గురిచేస్తుంది. ముఖ్యంగా, తిన్న వెంటనే నిద్రపోవడం లేదా వ్యాయామం చేయడం వంటివి అస్సలు మంచిది కాదు. భోజనం తర్వాత కనీసం 10-15 నిమిషాల పాటు నెమ్మదిగా నడవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రాత్రిపూట వీలైనంత త్వరగా భోజనం చేయడం అత్యంత ముఖ్యమైన అలవాటు. దీనివల్ల జీర్ణవ్యవస్థకు రాత్రంతా దాదాపు 10 నుంచి 12 గంటల పాటు పూర్తి విశ్రాంతి లభిస్తుంది.

3. సరైన మోతాదులో ఆహారం, నీరు

శరీరానికి నీరు చాలా అవసరం. కానీ భోజనం చేసేటప్పుడు ఎక్కువగా నీరు తాగితే, జీర్ణరసాలు పలుచబడి జీర్ణక్రియ మందగిస్తుంది. అందుకే భోజనానికి అరగంట ముందు, తిన్న అరగంట తర్వాత నీళ్లు తాగడం ఉత్తమమైన పద్ధతి. అలాగే, కడుపు బిగిసేలా తినకుండా, కాస్త ఖాళీ ఉంచుకొని మితంగా తినాలి. ఒకేసారి ఎక్కువ ఆహారం తీసుకోవడం జీర్ణాశయంపై తీవ్ర ఒత్తిడిని పెంచి, అజీర్ణానికి దారితీస్తుంది.



ఈ మూడు సాధారణ అలవాట్లను మన దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే, ఎలాంటి మందులు లేకుండానే జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేసుకోవచ్చు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు.

# యూపీలో జడ్జి సంచలనం.. 4 నెలల్లో 22 మందికి మరణశిక్ష!

యూపీలో ఓ జడ్జి నాలుగు నెలల్లో 22 మందికి ఉరిశిక్ష విధించిన జడ్జి

ముజఫర్‌నగర్ అదనపు సెషన్స్ జడ్జి రవికుమార్ దివాకర్ తీర్పులు

న్యాయవాది హత్య, దోపిడీ వంటి 10 తీవ్రమైన కేసుల్లో ఈ శిక్షలు ఖరారు



ఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌కు చెందిన అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కేవలం నాలుగు నెలల కాలంలోనే 10 వేర్వేరు కేసుల్లో 22 మందికి మరణశిక్ష విధించి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. ఈ వరుస తీర్పుల నేపథ్యంలో దేశంలో మరణశిక్షల అమలుపై మరోసారి విస్తృత చర్చ ప్రారంభమైంది. ప్రభుత్వ న్యాయవాది వెల్లడించిన వివరాల ప్రకారం, జడ్జి రవికుమార్ దివాకర్ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో ఈ కీలక తీర్పులను వెలువరించారు. న్యాయవాది సమీర్ సఫీ హత్య కేసు, హోంగార్డు హత్య, హైవే దోపిడీ, ఆర్థిక లాభం కోసం కిడ్నాప్ చేసి హత్య చేయడం వంటి అత్యంత క్రూరమైన నేరాల్లో నిందితులకు ఈ కఠిన శిక్షలు ఖరారు చేశారు. ఇందులో భాగంగా ఏప్రిల్‌లో ఏడుగురికి, మే నెలలో ఒకరికి, జూన్‌లో ఇద్దరికి, జూలైలో ఏడుగురికి, ఆగస్టు 13 నాటికి మరో ఐదుగురికి మరణశిక్ష విధించారు. ఇటీవల ఆగస్టు 12న, 1999 నాటి కిడ్నాప్, హత్య కేసులో షానవాజ్‌కు, ఆగస్టు 13న షామ్లీ జిల్లాలో జరిగిన పవన్ కుమార్ హత్య కేసులో నలుగురికి ఉరిశిక్ష విధిస్తూ ఆయన తీర్పునిచ్చారు. జడ్జి దివాకర్ గతంలో బరేలీలో పనిచేస్తున్న సమయంలోనూ 13 మందికి మరణశిక్ష విధించిన చరిత్ర ఉంది. దీంతో ఆయన ఇప్పటివరకు తన పదవీ కాలంలో మొత్తం 35 మందికి మరణశిక్ష విధించినట్లయింది. 2022లో వారణాసిలోని జ్ఞానవాపి మసీదులో వీడియోగ్రాఫిక్ సర్వేకు ఆదేశాలు జారీ చేసి జడ్జి రవికుమార్ దివాకర్ దేశవ్యాప్త గుర్తింపు పొందారు. అయితే, సెషన్స్ కోర్టు విధించిన మరణశిక్షలు అమలు కావాలంటే నిబంధనల ప్రకారం హైకోర్టు వాటిని ధ్రువీకరించాల్సి ఉంటుంది. అలాగే, ఈ తీర్పులను సవాలు చేస్తూ నిందితులకు సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునే చట్టపరమైన అవకాశం కూడా ఉంటుంది.

# ఇల్లు, పిల్లల చదువుకే రూ.7 లక్షలు.. చైనాలో భారతీయ కుటుంబం ఖర్చు వైరల్!

షాంఘైలో నెలకు రూ.9.81 లక్షల ఖర్చు

ఇంటి అద్దెకే నెలకు రూ.3.5 లక్షలు

పిల్లల స్కూల్ ఫీజు రూ.3.5 లక్షలు

కిరాణాకు నెలకు రూ.70,750 ఖర్చు

ఇంటి పనివాళ్లకు రూ.లక్షకుపైగా చెల్లిస్తున్న వైనం



చైనాలో జీవితం అంటే తక్కువ ఖర్చుతోనే సాగిపోతుందని చాలామంది అనుకుంటారు. కానీ షాంఘైలో ఉంటున్న ఓ భారతీయ కుటుంబం నెలవారీ ఖర్చులు మాత్రం అందుకు భిన్నమైన చిత్రాన్ని చూపిస్తున్నాయి. నలుగురు సభ్యులున్న ఆ కుటుంబం నెలకు దాదాపు రూ.9.81 లక్షలు ఖర్చు చేస్తోంది. అద్దె, పిల్లల చదువు, కిరాణా, ఇంటి పనివాళ్లు, వినోదం ఇలా పలు ఖర్చులను ఆ కుటుంబానికి చెందిన అదితి శర్మ సోషల్ మీడియాలో వివరించారు. అదితి శర్మ కుటుంబం షాంఘైలోని ఇంటి అద్దెకు నెలకు 25,000 యువాన్లు చెల్లిస్తోంది. మన కరెన్సీలో ఇది దాదాపు రూ.3.5 లక్షలు. పిల్లలు అంతర్జాతీయ పాఠశాలలో చదువుతున్నారు. వారి చదువుకు కూడా నెలకు మరో 25,000 యువాన్లు, అంటే సుమారు రూ.3.5 లక్షలు ఖర్చవుతున్నాయి. కుటుంబం నెలవారీ బడ్జెట్‌లో ఎక్కువ భాగం ఈ రెండు ఖర్చులకే వెళ్తోంది. కిరాణా సరుకులకు నెలకు దాదాపు 5,000 యువాన్లు ఖర్చవుతున్నాయి. అంటే సుమారు రూ.70,750. ఇంటి పనుల కోసం పెట్టుకున్న సిబ్బందికి నెలకు రూ.లక్షకుపైగా చెల్లిస్తున్నారు. విద్యుత్, నీరు, ఇతర యుటిలిటీ ఖర్చులకు సుమారు రూ.21,230 వెచ్చిస్తున్నారు. ప్రజా రవాణాకు మరో రూ.10 వేల వరకు ఖర్చవుతోంది. పిల్లల వినోదం, అదనపు కార్యక్రమాల కోసం నెలకు మరో 1,500 యువాన్లు ఖర్చు చేస్తున్నారు. బయట తినడం, షాపింగ్‌కు సుమారు 4,000 యువాన్లు, అంటే రూ.56,650 వరకు వెచ్చిస్తున్నారు. ఇలా అన్ని ఖర్చులు కలిపితే నెలకు దాదాపు రూ.9,81,860 అవుతున్నాయని అదితి తెలిపారు. అయితే ఈ మొత్తాన్ని షాంఘైలో ప్రతి కుటుంబానికి వర్తించే ఖర్చుగా చూడొద్దని ఆమె స్పష్టం చేశారు. తమ జీవనశైలి, పిల్లలు చదివే స్కూల్, ఉండే ప్రాంతం, ఇంటి అద్దె ఆధారంగా ఖర్చులు మారుతాయని చెప్పారు. తమకు ఎలాంటి ప్రవాస భత్యం రావడం లేదని, వైద్య బీమా మాత్రం 100 శాతం వైద్య ఖర్చులను కవర్ చేస్తుందని తెలిపారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పలువురు స్పందించారు. షాంఘై, బీజింగ్ వంటి పెద్ద నగరాల్లో అద్దెలు, అంతర్జాతీయ పాఠశాలల ఫీజులు భారీగా ఉంటాయని కొందరు పేర్కొన్నారు. చైనాలోని చిన్న నగరాలతో పోలిస్తే ఈ నగరాల్లో జీవన వ్యయం చాలా ఎక్కువగా ఉంటుందని మరికొందరు తెలిపారు.

# 72 ఏళ్ల వయసులో సాహసం.. యూరప్‌లో ఎత్తైన మంచు శిఖరాన్ని అధిరోహించిన విజయవాడ తాత!

విజయవాడకు చెందిన 72 ఏళ్ల రవీంద్రరావు సాహస యాత్ర

యూరప్‌లో ఎత్తైన ఎల్‌బ్రస్ శిఖరాన్ని అధిరోహించిన వైనం

17 ఏళ్ల మనవడు అనురాగ్‌తో కలిసి ఈ ఘనత సాధించిన తాత

వయసు కేవలం అంకె మాత్రమేనని నిరూపించిన వృద్ధుడు



వయసు కేవలం ఒక అంకె మాత్రమేనని నిరూపిస్తూ, విజయవాడకు చెందిన 72 ఏళ్ల వృద్ధుడు అరుదైన ఘనత సాధించారు. తన 17 ఏళ్ల మనవడితో కలిసి యూరప్‌లోనే అత్యంత ఎత్తైన పర్వత శిఖరాన్ని అధిరోహించి అందరినీ ఆశ్చర్యపరిచారు. పట్టుదల ఉంటే ఏ వయసులోనైనా అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని ఆయన చాటిచెప్పారు. విజయవాడకు చెందిన లింగం రవీంద్రరావు (72), ఆయన మనవడు అనురాగ్ పోకూరి (17) కలిసి యూరప్‌లోని మౌంట్ ఎల్‌బ్రస్ వెస్ట్ పీక్‌ను అధిరోహించాలని నిర్ణయించుకున్నారు. 5,642 మీటర్ల (18,510 అడుగుల) ఎత్తు ఉండే ఈ మంచు శిఖరాన్ని ఈ నెల 14వ తేదీన విజయవంతంగా అధిరోహించారు. తాతా-మనవళ్లు కలిసి సాధించిన ఈ సాహస యాత్ర ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అనురాగ్ పోకూరి, ప్రముఖ సినీ నిర్మాత, 'ఈతరం ఫిల్మ్స్' అధినేత పోకూరి బాబూరావుకు కూడా మనవడు కావడం విశేషం. ఏడు పదుల వయసు దాటినప్పటికీ, సరైన ఆరోగ్య సూత్రాలు, మంచి ఆహారం పాటిస్తే ఇలాంటి సాహసాలు చేయడం సాధ్యమేనని రవీంద్రరావు నిరూపించారు.

# తాతయ్య, నాన్నమ్మ కథలు చెబితే పిల్లలకు ఇన్ని ప్రయోజనాలా? సైన్స్ చెబుతున్న 3 విషయాలు

ఇంట్లో తాతాయ్య, నాన్నమ్మలు చెప్పే కథలతో పిల్లలకు ఎన్నో ప్రయోజనాలు

కుటుంబ నేపథ్యం, పెద్దల అనుభవాలు తెలుసుకునే అవకాశం

కొత్త పదాలు, వాక్య నిర్మాణాలు, వివరణలు, సంభాషణలు నేర్చుకునే ఛాన్స్

సామాజిక, భావోద్వేగ నైపుణ్యాలు అభివృద్ధి అవకాశం



తాతయ్య, నాన్నమ్మల దగ్గర కూర్చొని వాళ్ల చిన్ననాటి కథలు వినడం పిల్లలకు ఓ మధురమైన జ్ఞాపకం. కుటుంబంలో జరిగిన సంఘటనలు, తల్లిదండ్రుల చిన్ననాటి అనుభవాలు, కష్టాలను ఎలా ఎదుర్కొన్నారనే విషయాలు పిల్లల ఆలోచనా విధానంపై కూడా ప్రభావం చూపుతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం, భాషా నైపుణ్యాలను మెరుగుపరచడం, ఇతరులతో అనుబంధాన్ని బలోపేతం చేయడంలో ఉపయోగపడతాయి.

1. 'నేను ఎవరు?' అనే భావన బలపడుతుంది

పిల్లలు తమ గురించి తెలుసుకునే క్రమంలో కుటుంబ కథలకు కూడా ప్రాధాన్యం ఉంటుంది. కుటుంబంలో జరిగిన విషయాలను పిల్లలకు పెద్దలు చెప్పినప్పుడు తమ కుటుంబ నేపథ్యం, తమ తల్లిదండ్రుల అనుభవాలు, ఎదుర్కొన్న కష్టాల గురించి పిల్లలకు తెలుస్తుంది. ఉదాహరణకు.. 'మీ అమ్మ కూడా చిన్నప్పుడు స్కూల్‌కి వెళ్లడానికి భయపడేది' అని అమ్మమ్మ చెబితే.. తనకే ఎదురవుతున్న సమస్య కాదని పిల్లలకు అర్థమవుతుంది. ఇలాంటి కథలు కష్టాలను ఎదుర్కొనే ధైర్యాన్ని, నేను అనే ఆత్మవిశ్వాసాన్ని పెంచే అవకాశం ఉంటుంది.

2. భాషా నైపుణ్యాలు

కథలు వినేటప్పుడు పిల్లలు కొత్త పదాలు, వాక్య నిర్మాణాలు, వివరణలు, సంభాషణలు వింటారు. ఒక సంఘటన మొదలై.. దాని తర్వాత ఏం జరిగిందో అర్థం చేసుకోవడానికి వారు శ్రద్ధగా వినాలి. ముఖ్యంగా చిన్న పిల్లల్లో కథలను అర్థం చేసుకునే సామర్థ్యానికి పదజాలం, వ్యాకరణ పరిజ్ఞానం కీలకమని పరిశోధనలు సూచిస్తున్నాయి. తాతయ్య, నాన్నమ్మలు చెప్పే భిన్నమైన కథలు పిల్లలకు కొత్త పదాలు, కొత్త అనుభవాలను పరిచయం చేయగలవు.

3. భావోద్వేగాలను అర్థం చేసుకోవడం

తాతయ్య లేదా నాన్నమ్మ ఒకప్పుడు తాము ఎదుర్కొన్న భయం, నిరాశ, సంతోషం లేదా వైఫల్యం గురించి చెప్పినప్పుడు పిల్లలు కేవలం కథ వినడం మాత్రమే చేయరు. 'అప్పుడు మీకు ఎలా అనిపించింది?', 'తర్వాత ఏం చేశారు?' అంటూ ప్రశ్నలు అడుగుతారు. దీంతో ఇతరుల భావాలను అర్థం చేసుకోవడం, తమ అనుభవాలతో పోల్చుకోవడం వంటి సామాజిక, భావోద్వేగ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. తాతయ్య, నాన్నమ్మలతో ఏర్పడే ఆప్యాయమైన అనుబంధం కూడా పిల్లల సామాజిక నైపుణ్యాలకు మేలు చేస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

అసలు కథలో ఉన్న మ్యాజిక్ ఇదే..

తాతయ్య, నాన్నమ్మ కథలు పిల్లలకు పెద్ద జీవిత పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదు. వాళ్లు చిన్నప్పుడు చేసిన అల్లరి, ఎదుర్కొన్న కష్టం, మొదటి ఉద్యోగం, స్కూల్ అనుభవం.. ఇలా ఏ చిన్న జ్ఞాపకమైనా పిల్లలకు విలువైనదే. అందుకే వాళ్లు కథ చెబుతున్నప్పుడు ఫోన్ పక్కన పెట్టి పిల్లలను కాసేపు విననివ్వండి. ఏళ్ల తర్వాత పిల్లల మనసులో నిలిచిపోయేది పెద్దలు చెప్పిన ఉపదేశం కాకపోవచ్చు.. తమ పక్కనే కూర్చొని తాతయ్య, నాన్నమ్మ చెప్పిన ఆ చిన్న కథే కావచ్చు.

# 2026లో సోషల్ మీడియా ఇలా మారిపోతోంది.. మీరు చూస్తున్నదంతా మునుపటిలా ఉండదు!

పర్ఫెక్ట్ కంటే సహజమైన కంటెంట్‌కు ఆదరణ

చిన్న క్రియేటర్లకూ వైరల్ అయ్యే అవకాశం

సోషల్ మీడియాలోనే సమాచారం వెతుకుతున్న యూజర్లు

ఏఐ కంటే హ్యూమన్ టచ్‌కు పెరుగుతున్న విలువ

షాపింగ్ నిర్ణయాలపై సోషల్ మీడియా ప్రభావం



సోషల్ మీడియా ప్రతి ఏడాది కొత్తగా మారుతోంది. ఒకప్పుడు అందమైన ఫొటోలు, ట్రెండింగ్ పాటలు, భారీ ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీలే ఎక్కువగా కనిపించేవారు. ఇప్పుడు పరిస్థితి క్రమంగా మారుతోంది. సాధారణంగా తీసిన వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. లక్షలాది మంది ఫాలోవర్లు లేకపోయినా చిన్న క్రియేటర్లు పెద్ద ఆడియన్స్‌ను సంపాదించుకుంటున్నారు. అంతేకాదు.. సోషల్ మీడియా ఇప్పుడు కేవలం టైమ్‌పాస్ కోసం చూసే వేదికగా కాకుండా సమాచారం వెతకడానికి, వస్తువులు కొనడానికి, కొత్త ప్రదేశాలు తెలుసుకోవడానికి కూడా ఉపయోగపడుతోంది. 2026లో సోషల్ మీడియాను మార్చుతున్న ఐదు ముఖ్యమైన ట్రెండ్స్ ఇవే.

రియల్ లైఫ్‌కు ప్రాధాన్యం

ప్రతి ఫొటోను పర్ఫెక్ట్‌గా చూపించాలనే ఆలోచన క్రమంగా తగ్గుతోంది. కొంచెం బ్లర్‌గా ఉన్న ఫొటో, ఒక్క టేక్‌లో తీసిన వీడియో, సహజంగా మాట్లాడిన మాటలు కూడా ఇప్పుడు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. మరీ ఎక్కువగా ప్లాన్ చేసిన కంటెంట్ కంటే నిజ జీవితానికి దగ్గరగా కనిపించే పోస్టులకు ఆదరణ పెరుగుతోంది. క్రియేటర్లు తమ జీవితంలోని చిన్న చిన్న లోపాలను కూడా చూపిస్తున్నారు. అంటే సోషల్ మీడియాలో 'పర్ఫెక్ట్ లైఫ్' కంటే 'రియల్ లైఫ్'కు ప్రాధాన్యం పెరుగుతోంది.

లక్షల ఫాలోవర్లు లేకపోయినా..

గతంలో సోషల్ మీడియాలో గుర్తింపు రావాలంటే భారీ ఫాలోయింగ్ ఉండాలి. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. రికమెండేషన్ ఆధారిత ఫీడ్స్ వల్ల చిన్న క్రియేటర్లు కూడా ఒక్క పోస్టుతో వేలాది మందికి చేరుతున్నారు. ఇప్పటికే ఫేమస్ అయిన వ్యక్తుల కంటే కొత్తగా వచ్చినవారికీ వైరల్ అయ్యే అవకాశం పెరిగింది. కొన్నిసార్లు రోజుల తరబడి కష్టపడి తయారు చేసిన వీడియో కంటే సరదాగా తీసిన చిన్న క్లిప్ ఎక్కువగా వైరల్ అవుతోంది.

సోషల్ మీడియాలోనే సమాధానాలు!

రెస్టారెంట్ ఎలా ఉంది? ఏ హోటల్ బాగుంటుంది? ఏ స్కిన్‌కేర్ ప్రొడక్ట్ కొనాలి? జైపూర్‌లో రెండు రోజుల్లో ఏం చూడాలి? ఇలాంటి ప్రశ్నలకు ఇప్పుడు చాలామంది సోషల్ మీడియాలోనే సమాధానాలు వెతుకుతున్నారు. ముఖ్యంగా వీడియోల ద్వారా నిజమైన అనుభవాలు తెలుసుకోవడం ప్రజలకు ఆసక్తిగా మారింది. ఒక రెస్టారెంట్ పేరు తెలుసుకోవడం మాత్రమే కాదు.. అక్కడి వాతావరణం, ఫుడ్, ధరలు ఎలా ఉన్నాయో కూడా వీడియోల్లో చూసి నిర్ణయం తీసుకుంటున్నారు. దీంతో సోషల్ మీడియా క్రమంగా సెర్చ్ ఇంజిన్‌లా మారుతోంది.

ఏఐ కంటెంట్ పెరిగే కొద్దీ..

ఏఐతో ఫొటోలు, వీడియోలు, క్యాప్షన్లు, స్క్రిప్టులు క్షణాల్లో తయారవుతున్నాయి. దీంతో కంటెంట్ తయారు చేయడం చాలా సులభమైంది. కానీ అందరూ ఒకే రకమైన ఏఐ టూల్స్ ఉపయోగిస్తుండటంతో కేవలం అందంగా కనిపించే కంటెంట్ ప్రేక్షకులను ఎక్కువగా ఆకట్టుకోకపోవచ్చు. వ్యక్తిగత అనుభవం, ప్రత్యేకమైన హాస్యం, సహజమైన మాటతీరు, చిన్న చిన్న పొరపాట్లు కంటెంట్‌కు ప్రత్యేకతను ఇస్తున్నాయి. ఏఐ పోస్టును తయారు చేయగలదు.. కానీ దానిపై ఆసక్తి కలిగించే వ్యక్తిత్వాన్ని మాత్రం ఇవ్వలేదు.

## సోషల్ మీడియా నుంచి షాపింగ్ వరకు..

సోషల్ మీడియాలో చూసిన వస్తువును కొనడం ఇప్పుడు చాలా సాధారణంగా మారుతోంది. ఒకరు వేసుకున్న షూస్ నచ్చితే అవి ఎక్కడ దొరుకుతాయో తెలుసుకుంటున్నారు. ఒక మేకప్ ప్రొడక్ట్ లేదా గ్యాడ్జెట్ ఎలా పనిచేస్తుందో క్రియేటర్ వీడియోలో చూసి కొనుగోలు చేస్తున్నారు. అందుకే క్రియేటర్లు ఇప్పుడు వినోదం అందించడంతో పాటు కొనుగోలు నిర్ణయాలపై కూడా ప్రభావం చూపుతున్నారు. అయితే ప్రతి సిఫార్సు నిజాయతీగా ఉంటుందని భావించకూడదు. వినోదం, ప్రచారం, షాపింగ్.. ఈ మూడింటి మధ్య ఉన్న గీతలు మరింత చెరిగిపోతున్నాయి.

# హాస్పిటల్‌కు వెళుతున్నారా?.. మీరు తాకే ఈ వస్తువులతో తస్మాత్ జాగ్రత్త!

ఆసుపత్రులలో తరచూ తాకే వస్తువులపై సూక్ష్మక్రిములు అధికం

డోర్ హ్యాండిల్స్, కుర్చీలు, పెన్నుల ద్వారా ఇన్ఫెక్షన్ల ప్రమాదం

ఎలివేటర్ బటన్లు, వాటర్ డిస్పెన్సర్లు కూడా క్రిములకు నిలయాలు

ముఖాన్ని తాకకపోవడం, చేతులు శుభ్రం చేసుకోవడం వంటివి తప్పనిసరి

ఆసుపత్రులలో వ్యక్తిగత జాగ్రత్తలతో ముప్పును తగ్గించుకునే వీలు




ఆసుపత్రులు, క్లినిక్‌లలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. నిరంతరం శుభ్రపరిచే కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ, కొన్ని ప్రదేశాలు, వస్తువులు సూక్ష్మక్రిములకు నిలయాలుగా మారే ప్రమాదం ఉంది. రోగులు, వారి సహాయకులు, సిబ్బంది తరచూ తాకడం వల్ల ఈ వస్తువులపై కంటికి కనిపించని క్రిములు పేరుకుపోతాయి. అందుకే.. వైద్యశాలలకు వెళ్లినప్పుడు కొన్ని విషయాలలో అప్రమత్తంగా ఉండటం చాలా అవసరం. హాస్పిటల్‌లోకి అడుగుపెట్టినప్పటి నుంచి మనం ఎన్నో వస్తువులను తాకుతూ ఉంటాం. ముఖ్యంగా గదుల డోర్ హ్యాండిల్స్, లోపలికి నెట్టే ప్లేట్లను ప్రతి ఒక్కరూ ఉపయోగిస్తారు. అలాగే, వెయిటింగ్ రూమ్‌లోని కుర్చీలు, వాటి హ్యాండిల్స్‌ను ఎంతోమంది పట్టుకుంటారు. కూర్చోవడానికి, లేవడానికి వాటిపై చేతులు ఆనించడం సర్వసాధారణం. రిసెప్షన్ కౌంటర్ల వద్ద చేతులు, ఫోన్లు, పర్సులు, డాక్యుమెంట్లు వంటివి పదేపదే తాకుతూ ఉంటారు. ఇవన్నీ సూక్ష్మక్రిములు ఒకరి నుంచి మరొకరికి వ్యాపించడానికి కారణమవుతాయి. రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద అందరూ పంచుకునే పెన్నులు కూడా ఇన్ఫెక్షన్ల వ్యాప్తికి ఒక ముఖ్య కారణం. అదేవిధంగా, లిఫ్ట్‌లలోని బటన్లను వందల మంది వేర్వేరు వ్యక్తులు నొక్కుతారు. వాటిని ఎప్పుడు శుభ్రం చేశారో కూడా తెలియదు. మంచినీటి కోసం ఉపయోగించే వాటర్ కూలర్ ట్యాపులు లేదా డిస్పెన్సర్ బటన్లు కూడా క్రిములకు నిలయాలుగా ఉంటాయి. ఈ మధ్యకాలంలో రిజిస్ట్రేషన్, ఫీడ్‌బ్యాక్ కోసం ఉపయోగిస్తున్న ట్యాబ్లెట్ స్క్రీన్లు, డిజిటల్ పరికరాలను కూడా చాలామంది తాకడం వల్ల ముప్పు పొంచి ఉంది. వీటన్నిటితో పాటు బాత్‌రూమ్ డోర్ హ్యాండిల్స్, ట్యాపుల విషయంలో మరింత శ్రద్ధ అవసరం. అయితే, ఈ ముప్పు నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి కొన్ని సులభమైన మార్గాలున్నాయి. వీలైనంత వరకు డోర్లను మోచేతితో తెరవడం, వస్తువులను తాకాల్సి వస్తే టిష్యూ పేపర్ వాడటం మంచిది. ముఖ్యంగా హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్నప్పుడు చేతులను పదేపదే ముఖం, ముక్కు, కళ్ల దగ్గరకు తీసుకువెళ్లకూడదు. పని పూర్తికాగానే చేతులను శానిటైజర్‌తో లేదా సబ్బుతో శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. ఈ చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆసుపత్రులలో ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు.

శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక
కొత్త ఆలోచన.. కొత్త వార



## బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యులుగా చేరి బలాన్ని పెంచుకోవాలి

### డాక్టర్ బృందావనం ధన్వంతరి ఆచార్య



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి బ్రాహ్మణ మహిళ, పురుషుడు సభ్యులుగా చేరి తమ బలాన్ని పెంచుకోవాలని ప్రముఖ వైద్యులు, బ్రాహ్మణ సేవా సంఘం సీనియర్ నాయకులు డాక్టర్ బృందావనం ధన్వంతరి ఆచార్య పిలుపునిచ్చారు. బుధవారం డాక్టర్ బృందావనం ధన్వంతరి ఆచార్య ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యత్వం తీసుకున్నారు. ఆయనకు సభ్యత్వ బాండ్, ఐడెంటిటీ కార్డును బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్, విజయవాడ బ్రాంచ్ మేనేజర్ గోర్తి శ్రీనివాస్ లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బృందావనం ధన్వంతరి ఆచార్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సంక్షేమ సంస్థకు అనుబంధంగా ఉన్న కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యత్వం తీసుకోవడం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావచ్చన్నారు. సభ్యులకు వ్యాపారాలు చేసుకుని కుటుంబాలు ఆర్థికంగా బలపడే విధంగా వివిధ పథకాల ద్వారా రుణ సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. తొలిసారిగా చంద్రబాబు నాయుడు బ్రాహ్మణుల కోసం ఏర్పాటు చేసిన బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా అందిస్తున్న సేవలను తెలంగాణ ప్రభుత్వం కూడా గుర్తించి అక్కడ కూడా అదే తరహాలో సొసైటీని ఏర్పాటు చేసిందని, దీన్ని బట్టి ఈ సంస్థ ఉపయోగాన్ని గ్రహించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సొసైటీలో సభ్యులుగా చేరితే బలాన్ని పెంచుకోవడంతో పాటు బ్రాహ్మణుల హక్కులను కూడా కాపాడుకోవచ్చని ఆయన సూచించారు.

## మోడీ జన్మదినం సందర్భంగా సేవా సంకల్ప అభియాన్




మచిలీపట్నం శ్రీవార్త న్యూస్భారత ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదినం మరియు విశ్వకర్మ జయంతి సందర్భంగా మచిలీపట్నంలో బీజేపీ ఆధ్వర్యంలో "సేవా సంకల్ప అభియాన్" పేరుతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పార్టీ నేతలు ప్రకటించారు. మచిలీపట్నం కృష్ణాజిల్లా బీజేపీ కార్యాలయంలో ఈరోజు ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రధాని మోడీ 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం – 15 ఏళ్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా, 12 ఏళ్లు ప్రధానమంత్రిగా మచ్చలేని మహా నాయకుడిగా, ప్రపంచానికి ఆదర్శ నాయకుడిగా, రాజనీతిజ్ఞుడిగా ఎదిగారని కొనియాడారు. ఈ మేరకు పార్టీ నిర్ణయం ప్రకారం గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక మచిలీపట్నం మెహర్ బాబా ఆడిటోరియంలో బీజేవైఎం ఆధ్వర్యంలో నమో రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు విశ్వకర్మ జయంతి వేడుకలు మరియు ఆస్విధార దీపం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్ విచ్చేయనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్రరావు, పుప్పాల రామాంజనేయులు రాము, పామర్తి రామకృష్ణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రింకి శ్రీనివాస్ నాయుడు, వేములపల్లి వెంకటరమణ, బొమ్మిడి నారాయణస్వామి, జి.విజయబాబు, బండారు సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. రేపటి కార్యక్రమాల్లో బీజేపీ, బీజేవైఎం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పాత్ర కీలకం.....జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

### కానుమోలులో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు 1364వ శాఖ ప్రారంభం



బాపులపాడు శ్రీవార్త న్యూస్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. బాపులపాడు మండలం, కానుమోలు గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నూతన శాఖను ప్రారంభించారు. ఈ శాఖ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు 1364వ శాఖ కాగా, గుడివాడ ప్రాంతీయ కార్యాలయ పరిధిలో 50వ శాఖగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక సమ్మిళితత్వం ఎంతో అవసరమన్నారు. వాణిజ్య బ్యాంకులు బ్యాంకింగ్ సేవలు అందించేందుకు వెనుకాడే మారుమూల ప్రాంతాల్లోకి సైతం ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు వెళ్లి శాఖలను ఏర్పాటు చేసి ప్రజలకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలో కానుమోలులో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నూతన శాఖ ప్రారంభం కావడం హర్షణీయమన్నారు. కానుమోలు, పరిసర గ్రామాల్లోని రైతులు, ప్రజలకు ఈ శాఖ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు బ్యాంకులో పొదుపు చేయడంతో పాటు బ్యాంకు అందించే వివిధ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయం, చిన్నతరహా వ్యాపారాలు, ఇతర ఆర్థిక కార్యకలాపాలను చేపట్టే వారు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఒక ప్రాంతంలోని ప్రజలందరూ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకుని, ఆ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే బ్యాంకు సేవల లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజలకు అవసరమైన బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలకు ఊతమివ్వాలని సూచించారు. నూతన శాఖ ప్రారంభానికి కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు కార్యవర్గానికి, సిబ్బందికి కలెక్టర్ అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన శాఖ ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందిస్తూ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విజయ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ చైర్మన్ టి అర్జున్ రావు, ఏపీ గ్రామీణ బ్యాంకు చీఫ్ రిస్క్ ఆఫీసర్ ఎం. అరుణ్ కుమార్, జనరల్ మేనేజర్ జె జుమ్మిలాల్ మురళీలాల్, రీజనల్ మేనేజర్ కే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పెడన కలంకారీలో ప్రమాదకర రసాయనాల వినియోగంపై విచారణకు ఆదేశం



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్ :పెడన కలంకారి పరిశ్రమలో క్యాన్సర్ కారకమైన ప్రమాదకర రసాయనాల వినియోగంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీని రాష్ట్ర పర్యావరణం మరియు అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీకాంతిలాల్ దండే ఆదేశించారని, ఈ మేరకు గౌరవ లోకాయుక్త కేసు నెం.1884/2026/బి1 లో ఉత్తర్వులు జారీ చేశారని ఆర్టీఐ కార్యకర్తలు తెలిపారు. కృష్ణాజిల్లా పెడన కలంకారి పరిశ్రమలో రంగుల నిమిత్తం క్యాన్సర్ కారకమైన ప్రమాదకర రసాయనాల వాడకంపై పర్యావరణం మరియు అటవీశాఖ ముఖ్యకార్యదర్శి శ్రీకాంతిలాల్ దండే, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీ శ్రీ ఎం.శ్రీ శరవణ్, వి.ఎస్.ఎస్ విజయవాడ వారిని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్టీఐ కార్యకర్తలు జంపాన శ్రీనివాస్ గౌడ్, బేతపూడి జోగేశ్వరరావు, శిరివెళ్ల గౌరి లు రాష్ట్ర లోకాయుక్తకు ది.20.06.2026 న చేసిన ఫిర్యాదుపై రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.రజని ఆదేశాల మేరకు పర్యావరణ అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీకాంతిలాల్ దండే పై ఉత్తర్వులను జారీ చేశారు. కృష్ణాజిల్లా పెడన మున్సిపాలిటీ, కలంకారి వస్త్రాల తయారీకి ఎంతో ప్రాముఖ్యత కలిగింది. ఈ పరిశ్రమపై ఆధారపడి 15 వేల మంది వెనుకబడిన కులాలకు చెందిన దేవాంగులు, పద్మశాలి వర్గాలకు చెందిన వారు జీవనం సాగిస్తున్నారు. కలంకారి వస్త్రాల తయారీలో సహజ సిద్ధమైన రంగులనే వాడాల్సి వుండగా 15 నుండి 20% మంది క్యాన్సర్ కారకమైన ప్రమాదకరమైన రసాయనాలను రంగుల నిమిత్తం వాడటం కారణంగా పెడన పరిసర గ్రామాలలో నీరు, రామరాజు కాలువ, బుద్దాలపాలెం కాలువలలో నీరు కలుషితం అవుతోంది. పెడన పరిసర గ్రామాల్లోని కాలువలలో నీరు కలుషితం కాకుండా, కలుషితం చేసే కలంకారి పరిశ్రమ యజమానులపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర లోకాయుక్తకు ఫిర్యాదు చేయటం జరిగిందని యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ ప్రతినిధులు, ఆర్టీఐ కార్యకర్తలు జంపాన శ్రీనివాస్ గౌడ్, బేతపూడి జోగేశ్వరరావు, శిరివెళ్ల గౌరి తెలిపారు.

# పిల్లల అభివృద్ధిని ప్రతిరోజూ గమనిస్తూ ప్రోత్సహించాలి

### నవచేతన యాప్‌లో ఏఐ ఆధారిత ఈ సీ డి స్క్రీనింగ్‌ను స్వయంగా పరిశీలించిన కలెక్టర్

### చిన్నారులతో, వారి తల్లులతో ముఖాముఖిగా ముచ్చటించిన జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



గన్నవరం శ్రీ వార్త న్యూస్ కృష్ణాజిల్లా గన్నవరం ప్రాజెక్టు, కానుమోలు సెక్టార్ పరిధిలోని పెరికేడు అంగన్‌వాడీ ప్రీ-ప్రైమరీ పాఠశాలను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న ప్రీ-ప్రైమరీ విద్య, వారి ప్రారంభ దశ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను పరిశీలించారు. చిన్నారుల ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ ఈ సీ డీ స్క్రీనింగ్లో భాగంగా వారి వయస్సుకు అనుగుణంగా శారీరక, మానసిక, భాషా, అభిజ్ఞా, సామాజిక తదితర అభివృద్ధి అంశాలను అంచనా వేసే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. నవచేతన యాప్‌లో ఏఐ ఆధారిత స్క్రీనింగ్ పరిశీలన, చిన్నారుల అభివృద్ధి స్థాయిని అంచనా వేసేందుకు నవచేతన యాప్‌లో ఏఐ ఆధారిత స్క్రీనింగ్ ద్వారా వివరాలను నమోదు చేస్తున్న ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. స్క్రీనింగ్‌లో భాగంగా చిన్నారులను అడిగే ప్రశ్నలు, వారు ఇచ్చే సమాధానాలు, వాటి ఆధారంగా యాప్‌లో వివరాలను నమోదు చేసే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీ కే బాలాజీ చిన్నారులతో స్వయంగా ముఖాముఖిగా మాట్లాడి, వారికి వివిధ ప్రశ్నలు వేసి వారి నుంచి వచ్చే సమాధానాలను పరిశీలించారు.



చిన్నారులు వాస్తవంగా ఇచ్చిన సమాధానాల ఆధారంగానే నవచేతన యాప్‌లో స్క్రీనింగ్ వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పిల్లల ముందు తల్లిదండ్రులు సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించాలి అంగన్‌వాడీ కేంద్రానికి హాజరైన చిన్నారుల తల్లులతో కూడా జిల్లా కలెక్టర్ కొద్దిసేపు ముఖాముఖిగా ముచ్చటించారు. పిల్లల్లో కొన్ని అలవాట్లు ఏర్పడకూడదని తల్లిదండ్రులు ఆశిస్తున్నప్పుడు, ఆ అలవాట్లకు తల్లిదండ్రుల ప్రవర్తనే కారణం కాకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ముఖ్యంగా పిల్లల ముందు తల్లిదండ్రులు సెల్‌ఫోన్‌ను అధికంగా వినియోగిస్తే, అది పిల్లలపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని తెలిపారు. పిల్లలకు సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించాలని చెబుతూ, తల్లిదండ్రులు మాత్రం వారి ముందు ఎక్కువ సమయం సెల్‌ఫోన్‌లో గడపడం సరైన విధానం కాదని అన్నారు. పిల్లలకు ఆదర్శంగా నిలిచేలా తల్లిదండ్రులు తమ ప్రవర్తనలో మార్పు తీసుకురావాలని సూచించారు. పిల్లల లెర్నింగ్ సామర్థ్యాన్ని ప్రతిరోజూ గమనించాలిచిన్నారుల నేర్చుకునే సామర్థ్యాన్ని తల్లులు ప్రతిరోజూ స్వయంగా గమనిస్తూ, వారి అభివృద్ధిని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఒకే అంశాన్ని ఒకేసారి కాకుండా రోజువారీగా వివిధ అంశాలపై పిల్లలకు పరిచయం చేస్తూ, వారు ఎంతవరకు గుర్తుంచుకుంటున్నారు, అర్థం చేసుకుంటున్నారు అనే విషయాన్ని గమనించాలని తెలిపారు. ఉదాహరణకు ఒక రోజు పిల్లలకు వివిధ రంగులను గుర్తించేలా నేర్పిస్తే, మరుసటి రోజు సంఖ్యలు, ఆల్ఫాబెట్లు, ఆ తర్వాత సులభమైన కూడికలు వంటి అంశాలను పరిచయం చేసి, వాటిని పిల్లలు ఎలా నేర్చుకుంటున్నారో ప్రత్యక్షంగా గమనించాలని సూచించారు. పిల్లల అభ్యసన సామర్థ్యంలో ప్రతిరోజూ వస్తున్న మార్పులను తల్లిదండ్రులు గమనిస్తూ, వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలని తెలిపారు. పిల్లలు ఏ అంశంలో ఆసక్తి చూపుతున్నారు, ఏ అంశాన్ని త్వరగా నేర్చుకుంటున్నారు, ఎక్కడ మరింత శ్రద్ధ అవసరం అనే విషయాలను గుర్తించి, వారి సామర్థ్యాలను మెరుగుపరిచేలా తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఏఐ ఆధారిత స్క్రీనింగ్ విధానాన్ని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా చిన్నారుల అభివృద్ధి స్థాయిని క్రమం తప్పకుండా అంచనా వేయడంతో పాటు, అవసరమైన చోట తగిన శ్రద్ధ చూపేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ శ్రీమతి ఐ. విమల, గన్నవరం సీడీపీఓ శ్రీమతి మంగ, కానుమోలు సెక్టార్ సూపర్‌వైజర్ శ్రీమతి కె. శాంతి శిరీష, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా చేనేత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ



పెడన శ్రీ వార్త న్యూస్ :వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పెడనలో నాలుగు నిరుపేద చేనేత కుటుంబాలకు సుమారు పది వేల రూపాయల విలువైన నిత్యావసర సరుకులను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అవసరమైన వారిని ఆదుకోవాలనే సదుద్దేశంతో పెడన శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. పెడన 11వ వార్డు మరియు కప్పలదొడ్డి ప్రాంతాల్లోని దివ్యాంగులు, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో బాధపడుతున్న చేనేత కళాకారులను గుర్తించి ఈ సహాయం అందించారు. మిత్రులు



పిచ్చుక లక్ష్మీ కుమారి మరియు గుత్తి డి.కే. సుబ్బారాయుడు అందించిన ఆర్థిక సౌజన్యంతో నెల రోజులకు సరిపడా బియ్యం మరియు నిత్యావసర వస్తువులను కొసనం భ్రమరాంబ, పేరిశెట్టి ఈశ్వరి, చంద్రనాగమ్మ, యక్కల లక్ష్మి కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు నాగరవి పేరిశెట్టి మాట్లాడుతూ దాతల కోరిక మేరకు తూచా తప్పకుండా అర్హులైన వారిని ఎంపిక చేశామని, భవిష్యత్తులో కూడా దాతలు ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరిశెట్టి నాగరవి, బూసం సాయిబాబు, బళ్ళ నాగేశ్వరరావు, చేనేత కళాకారులు పాల్గొన్నారు.

## నారాయణ ఒలింపియాడ్ స్కూల్ లో ఘనంగా ఓజోన్ పరిరక్షణ దినోత్సవం కోనేరు సెంటర్ లో విద్యార్థుల మానవహారం




మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ :ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం శిడింబి అగ్రహారంలోని నారాయణ ఒలింపియాడ్ స్కూల్ ఆధ్వర్యంలో చారిత్రక కోనేరు సెంటర్ వద్ద విద్యార్థులతో భారీ మానవహారం నిర్వహించి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. క్లస్టర్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్ ఆదేశానుసారం ప్రిన్సిపాల్ ఎస్. సాయి సుధీర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సి.హెచ్. సాయి సుధీర్ మాట్లాడుతూ భూమి చుట్టూ రక్షణ కవచంగా ఉండే ఓజోన్



పొర ఆవశ్యకతను వివరించారు. భూమిని హానికరమైన సూర్యకిరణాల నుంచి కాపాడే ఓజోన్ పొరను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కాలుష్యాన్ని తగ్గిస్తూ, ప్రకృతిని కాపాడే బాధ్యతాయుతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. "ఓజోన్ కు రక్షణ... భూమికి, భవిష్యత్తుకు భరోసా" అనే నినాదంతో భూమిని భావితరాలకు సురక్షితంగా అందించాలని సూచించారు. అనంతరం కోనేరు సెంటర్ లో విద్యార్థులు మానవహారం చేపట్టి "సేవ్ ట్రీస్.. సేవ్ ఎర్త్, జీవన్ బచావో.. పర్యావరణ్ బచావో, మొక్కలను నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం" అంటూ నినాదాలు చేశారు. నారాయణ విద్యార్థులు చేపట్టిన ఈ ర్యాలీ స్థానిక ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సి.హెచ్. సాయి సుధీర్, హైస్కూల్ అకడమిక్ డీన్ జె. భవీంద్ర, ఏఓ వి. రవి కుమార్, ఉపాధ్యాయులు కె.ఎస్. సాంబశివరావు, జె. కేదార్నాథ్, ఎం. జనార్ధన్, ఎం. మాధవి, వి. మేఘన, ఎన్. లావణ్య, ఏంజెల్ తదితరులు పాల్గొన్నారు.

## కానుమోలు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో వైద్య సేవల పరిశీలన

### పంచకర్మ వైద్యం, యోగా, ఔషధాల లభ్యతపై ఆరా





కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్ కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కే. బాలాజీ కానుమోలు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సౌకర్యాలను పరిశీలించారు. ఆయుష్ వైద్యాధికారి డా. కె. వాహినిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పంచకర్మ వైద్యం, మహిళలు, పురుషులకు ప్రత్యేక సౌకర్యాలు, యోగా సేవలు అందుబాటులో ఉన్నాయని డా. వాహిని కలెక్టర్‌కు వివరించారు. కేరళ నుంచి ఖరీదైన ఆయుర్వేద మందులను ప్రభుత్వం సరఫరా చేస్తుండటంతో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. కానుమోలు



డిస్పెన్సరీ దేశంలోనే తొలి ఆయుష్ సోలార్ డిస్పెన్సరీగా ప్రత్యేకత కలిగి ఉందని, ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 40 రకాల ఔషధ మొక్కలను పెంచుతున్నట్లు వివరించారు. స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బయోమెడికల్ వ్యర్థాల విభజన, కలర్ కోడింగ్ విధానాన్ని పాటిస్తున్నామని, ఎన్ ఎ ఎం మార్గదర్శకాల మేరకు రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా, చక్కగా నిర్వహిస్తూ రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు కలెక్టర్ డి.కే. బాలాజీ డా. కె. వాహినిని అభినందించారు.

## విద్యార్థుల్లో పొదుపు అలవాటు పెంపొందించేందుకు పోస్టల్ ఆర్డీ ఖాతాల పంపిణీ

### విద్యార్థులకు పాస్ బుక్ లను పంపిణీ చేయనున్న జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ విద్యార్థుల్లో చిన్ననాటి నుండే పొదుపు అలవాటు, ఆర్థిక క్రమశిక్షణ పెంపొందించే లక్ష్యంతో మచిలీపట్నం పోస్టల్ డివిజన్ ఆధ్వర్యంలో రేపు పోస్టాఫీస్ ఆర్డీ ఖాతా పాస్ బుక్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. మచిలీపట్నం పోస్టల్ సూపరింటెండెంట్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, గురువారం చిలకలపూడిలోని పాండురంగ హైస్కూల్ లో జరుగనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ పాల్గొని విద్యార్థులకు పాస్ బుక్ లను పంపిణీ చేయనున్నారు. పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్ నిబంధనల ప్రకారం 10 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల విద్యార్థులు తమ పేరుతో స్వతంత్రంగా ఖాతాలను నిర్వహించవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో పొదుపు అలవాటు పెంపొందించే లక్ష్యంతో నెలకు కనీసం రూ. 100/- తో పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ (ఆర్డీ) ఖాతాలను ప్రారంభించేందుకు ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్న మొత్తాన్ని ప్రతి నెలా క్రమం తప్పకుండా పొదుపు చేయడం ద్వారా విద్యార్థులు చిన్న వయస్సు నుండే పొదుపు, ఆర్థిక క్రమశిక్షణ మరియు భవిష్యత్ ఆర్థిక ప్రణాళిక వంటి మంచి అలవాట్లను అలవర్చుకోవచ్చని, ఈ నేపథ్యంలో పోస్టాఫీస్ ఆర్డీ పథకం విద్యార్థులకు అనుకూలమైన పొదుపు పథకంగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి జిల్లా పరిపాలన అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని మచిలీపట్నం పోస్టల్ డివిజన్ పేర్కొంది. జిల్లా కలెక్టర్ గారి పాల్గొనడం విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించడంతో పాటు, పాఠశాల స్థాయిలో పొదుపు మరియు ఆర్థిక క్రమశిక్షణపై మరింత అవగాహన కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యాలు పోస్టాఫీస్ పొదుపు పథకాలను సద్వినియోగం చేసుకొని "చిన్ననాటి పొదుపు - సురక్షిత భవిష్యత్తుకు బాట" అనే సందేశాన్ని ఆచరణలో పెట్టాలని మచిలీపట్నం పోస్టల్ డివిజన్ విజ్ఞప్తి చేసింది.

Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001